ఈనాడు
పశ్చిమ గోదావరి

బుధవారం 16 ఆగస్టు 2017 | 16 పేజీలు



సీఆర్ఆర్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

పేదరిక నిర్మూలనే లక్ష్యం

- వచ్చే సంవత్సరానికి పోలవరం నుంచి నీరు
- వ్యవసాయంలో రెండంకెల వృద్ధి సాధించాం
- 43 వేల మహిళా సంఘాలకు రూ. 987 కోట్ల రుణాలు
- స్వాతంత్ర్య దినోత్సవంలో ఇన్‌ఛార్జి మంత్రి పుల్లారావు



జెండా వందనం చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టరు భాస్కర్, ఎస్పీ రవిప్రకాష్, రేంజ్ డీఐజీ రామకృష్ణ

ఈనాడు, ఏలూరు

పేదరికం, నిరుద్యోగ నిర్మూలన, రైతాంగ సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్య, ఇతర ప్రాధాన్య రంగాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఆయన ఏలూరు కవాతు మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్, ఎంపీలు గోకరాజు గంగరాజు, మాగంటి బాబు, రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, కలెక్టర్ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో తొలుత ఇన్‌ఛార్జి మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగంలో రెండంకెల వృద్ధి సాధించామని, ఈ రంగం ద్వారా రూ. 6,619 కోట్ల ఆదాయంతో 13.1 శాతం వృద్ధి సాధించామని చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రూ. 2443 కోట్ల ఆదాయం లక్ష్యంగా కృషి చేస్తున్నామని, జిల్లాలో మూడోపంట ద్వారా అదనపు ఆదాయం లభించేలా కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో రైతులకు రూ. 250 కోట్ల విలువైన విత్తనాలను 75 శాతం రాయితీపై **(మిగతా 7లో)**

ఇసుకాసురుల ఆగడం
రుసుముల జులుం..!

- సవాలక్ష విధానాలు.. అక్రమార్కులకే వరాలు



గోదావరిలో ఇసుక తవ్వకాలు (దాచిన చిత్రం)

నిడదవోలు, న్యూస్‌టుడే

భవన నిర్మాణాలకు సంబంధించి... సామాన్యులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ఇసుక సక్రమంగా చేరాలి. ఇది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చిన మూడేళ్లుగా అనేక విధానాలను అవలంభించింది. కానీ ఆ నిర్ణయాలు సామాన్య ప్రజల కన్నా... దళారులు, అధికార పార్టీ నాయకులే సొమ్ము చేసుకున్నారనే అపవాదు ప్రభుత్వానికి అంటుకుంది. ఇసుక వ్యవహారంలో ప్రభుత్వ పనితీరు పూర్తిగా మసకబారింది. ఇసుక అక్రమ వ్యాపారానికి దళారుల నుంచి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నెల మొదటి నుంచి ఉచితం అనే పదాన్ని తొలగించి... ర్యాంపుల వద్ద రవాణా ఛార్జీలు కాకుండా యూనిట్ ఇసుకను రూ.750కు మాత్రమే విక్రయించాలని రుసుములు నిర్ణయించారు. అయితే ఇంత వరకు ఇసుక అక్రమాలకు అలవాటు పడిన వారికి ఈ రుసుములు కూడా రుచించడం లేదు. అంతకు మించి ధరను అక్రమంగా వసూలు చేస్తూ ప్రజలను రాబందుల్లా దోచుకుతింటున్నారు. కొవ్వూరు మండలం ఔరంగబాద్ ర్యాంపు వద్ద యూనిట్ ఇసుకకు రూ.750ల వరకు మాత్రమే వసూలు చేయాలి. ఇది ప్రభుత్వం నిర్ణయించిన రుసుము. అయితే ఇంతవరకు ఇసుక పేరుతో దోచుకుని భారీగా లాభపడ్డ అక్రమార్కుల కళ్లకు ఈ మొత్తం ఏ మాత్రం ఆనడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కన్నా రెట్టింపు ధర **(మిగతా 7లో)**

చందాల దందా

ట్రాఫిక్‌కు అంతరాయాలు ● పొంచి ఉన్న ప్రమాదాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

- భీమవరం - తాడేపల్లిగూడెం రహదారిలో రెండ్రోజుల కిందట కృష్ణాష్టమి చందా అంటూ కొందరు యువకులు వాహనాలకు అడ్డుగా నిలిచి దందా మొదలు పెట్టారు. ఆ సమయంలో అత్యవసరంగా ఆసుపత్రికి ద్విచక్రవాహనంపై వెళ్తున్న దంపతులను అడ్డుకున్నారు. చందా వేసే వరకు విడిచిపెట్టేది లేదంటూ పట్టుకోవడంతో చందా సంగతి దేవుడెరుగు.. ఘర్షణ వాతావరణం నెలకొంది. చివరకు కొందరు వాహనదారులు ఆ యువకులను మందలించగా వెనక్కి తగ్గారు.
- వినాయక చవితికి చందాలు ఇవ్వండంటూ సమీప గ్రామాల యువకులు భీమవరం- ఉండి రహదారిపైకి వచ్చారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ సెలవు సందర్భంగా ఖాళీగా ఉండటంతో పుస్తకాలు చేతపట్టుకుని చందాలు వసూలు చేశారు. అదే దారిలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడికి అడ్డుగా వెళ్లడంతో వాహనం అదుపుతప్పి ఘర్షణ మొదలైంది. చందా ఎక్కడా ఇవ్వని తనను అడ్డుకోవడం ఏమిటంటూ వాహనదారుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ రహదారిలో చూసినా ఇదే పరిస్థితి. చందా ఇచ్చే వారుంటారు, ఇవ్వని వారుంటారు. ఇస్తే ఒక రకంగా, ఇవ్వకపోతే మరో విధంగా వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇదే విధమైన ఇబ్బంది తాడేపల్లిగూడెం - ఏలూరు, తాడేపల్లిగూడెం - తణుకు రహదారుల్లోనూ నెలకొంది. రోడ్లకు అడ్డంగా నిలబడి బలవంతపు **(మిగతా 12లో)**



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు





ప్రగతి వీచిక.. మురిసిన పతాక

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు



శ్రీశర్వాణీ విద్యార్థుల ప్రదర్శన



భారతమాతకు వందనం



వేలేరుపాడు కేజీబీవీ విద్యార్థుల ప్రదర్శన

ఏడు పదుల స్వాతంత్ర్య సంరంభం అంబరాన్నంటింది. జిల్లా అభివృద్ధిని చాటే శకటాల ప్రదర్శనలు.. దేశభక్తిని ప్రతిబింబించే విద్యార్థుల ప్రదర్శనలు.. పోలీసుల కవాతు.. సాహస విన్యాసాలు.. వెరసి మువ్వన్నెల జాతీయ పతాక మురిసి మెరిసింది. ఏలూరులోని పోలీసు పరేడ్ మైదానం వేదికగా బుధవారం స్వాతంత్ర్య దిన వేడుక ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.



స్వాతంత్ర్య సమరయోధురాలిని సన్మానిస్తున్న మంత్రి పుల్లారావు, కలెక్టరు భాస్కర్



ఆదివాసీ సంప్రదాయ నృత్య సంబరం



స్వాతంత్ర్య దీప్తిని చాటిన కస్తూర్బా విద్యాలయ విద్యార్థులు



ఐటీడీఏ పాఠశాల విద్యార్థుల నృత్యం









వివిధ శాఖల అభివృద్ధి శకటాల ప్రదర్శన



గోపన్నపాలెం వ్యాయామ కళాశాల విద్యార్థుల ప్రదర్శన



భాష్యం విద్యార్థుల ప్రదర్శన




ఏపీ నిట్‌కు వస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

నేడు నిట్‌లో వృత్త్యంతర అవగాహన సదస్సు

విద్యార్థుల రాకతో కళకళలాడిన ప్రాంగణం

పెదతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ఏపీ నిట్ ప్రాంగణం కొత్త విద్యార్థులతో మంగళవారం కళకళలాడింది. 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలు పొందిన ప్రథమ సంవత్సర విద్యార్థులు కళాశాలకు చేరుకున్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బుధవారం ఉదయం 10.30 గంటలకు పెదతాడేపల్లిలోని నిట్ తాత్కాలిక ప్రాంగణంలో వృత్త్యంతర అవగాహన (ఓరియంటేషన్ ప్రోగ్రామ్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఏపీ నిట్ మెంటార్ డైరెక్టర్ డాక్టర్ జీఆర్సీ రెడ్డి, ఆర్ఈసీ వరంగల్ ఆచార్యులు పీజీ శాస్త్రి హాజరవుతారని ఏపీ నిట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. 17 నుంచి తరగతులను ప్రారంభించనున్నామని వివరించారు.

ఒక్కటే సందడి

ఏపీ నిట్‌లో ప్రవేశాలు పొందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిట్ తాత్కాలిక ప్రాంగణానికి చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. 2015లో ఏర్పాటుచేసిన నిట్‌లో మొత్తం ఎనిమిది కోర్సులకుగాను 480 సీట్లు కేటాయించారు. ఇందులో 50 శాతం సీట్లను ఏపీ విద్యార్థులకు, మిగిలిన సీట్లను ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించారు. దీనిలోభాగంగా ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రక్రియలో మొత్తం 438 మంది విద్యార్థులు నిట్‌లో చేరిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఇంకా 42 సీట్లు భర్తీకాకుండా మిగిలిపోయాయి. వీటిలో ఆరు సీట్లు ఏపీ విద్యార్థులవికాగా, మిగిలిన 36 సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థులవి. ప్రవేశాలు పొందిన 438 మంది విద్యార్థుల్లో 334 మంది బాలురుకాగా, 104 మంది బాలికలు ఉన్నారు. బాలురకు నిట్ ప్రాంగణానికి సమీపంలోని వాసవి జీఎంఆర్ డీఎడ్ కళాశాలలోను, వాసవి కళాశాలలోని ఫార్మాసిస్ట్ వసతి గృహంపై అంతస్థును, బాలికలకు వాసవి విద్యార్థినులకు నిర్వహిస్తున్న వసతిగృహాల పక్కనే వసతిగృహాలను కేటాయించారు. దీంతో ఆయా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు లగేజీలు, బ్యాగులతో వస్తుండటంతో నిట్ ప్రాంగణం పండుగ వాతావారణాన్ని సంతరించుకుంది.



నూతన షోరూంను సందర్శిస్తున్న మంత్రి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటి బుజ్జి తదితరులు

సోనోవిజన్ నూతన షోరూం ప్రారంభం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు అమీనాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సోనోవిజన్ రెండో షోరూంను మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటిబుజ్జిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సోనోవిజన్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 34 షోరూంలను నిర్వహిస్తూ వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందిస్తుందన్నారు. ఏలూరు, నరసాపురం ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జిలు మాట్లాడుతూ వినియోగదారులకు నిబద్ధతతో సేవలు అందిస్తున్న సోనోవిజన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు భాస్కర్ మూర్తి, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు మాగంటి రాంజీ, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, ఏలూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ కురెళ్ల రాంప్రసాద్, న్యాయవాది బి.వి.కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం కొనుగోలుదారులకు సంబంధించిన లక్కీ డ్రాను మంత్రి తీశారు. దీనిలో మొదటి బహుమతిగా మారుతీ ఆల్టో కారును వి.నాగబాబు (పెదపాడు మండలం బూరాయిగూడెం), రెండో బహుమతిగా ఎల్ఈడీ టీవీని కె.పి.మోహన్ (ఏలూరు మండలం శనివారపుపేట), మూడో బహుమతిగా రిఫ్రిజేటర్‌ను ఎ.ప్రమోద్ (ఏలూరు విద్యానగర్), నాలుగో బహుమతిగా వాషింగ్ మెషిన్‌ను బి. డేవిడ్‌రాజు (దెందులూరు మండలం, పోతునూరు)లు గెలుచుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

పట్టణాలు.. నగరపాలక సంస్థలుగా, స్పెషల్ హోదా కలిగిన పురపాలక సంఘాలుగా వర్గోన్నతి దిశగా ముందుకు సాగుతున్నాయి. పిల్లల చదువుల కోసమో, ఉపాధి నిమిత్తమో పచ్చని పల్లెసీమను విడిచి పట్టణాలకు చేరే వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. పట్టణానికి చేరుకోగానే అధునాతన భవంతులు కనిపించడం అక్కడ అద్దెలు ఎక్కువగా ఉన్నా వాటినే ఆశ్రయిస్తుండటం భవనాలు కలిగిన కొందరు యజమానులకు వరంగా మారింది. పన్నులు చెల్లించకుండా, నిబంధనలు పాటించకుండా ఆకాశాన్నంటే ఎత్తులో భవంతులు నిర్మించేస్తున్నారు. ఇటువంటి సమయంలో ఆయా పట్టణాల్లోని అధికారులు, సిబ్బంది చేతివాటం ఉంటుందేమోననే భావనలో ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఇంటి నిర్మాణదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా ఇంటి నుంచే ఆన్‌లైన్లో అనుమతులు పొందే అవకాశం కల్పించింది. ఇది కొందరి పురపాలక సిబ్బంది జేబులు నింపుతోంది. దాంతో అనుమతి పొందే దాని కంటే పెద్ద పెద్ద భవనాలను నిర్మించేస్తున్నారు.

భవనాలపై అవినీతి గద్దలు

➡ ఆన్‌లైన్‌ను మోసగించేస్తున్నారు ➡ వాటాలంటూ వసూళ్లు ➡ కట్టడి లేకుండా కట్టడాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:

గతంలో ఎవరైనా ఇల్లు కానీ, భవనం కానీ నిర్మించుకుంటున్నారంటే తోచినంత సహాయం చేసేవారు.. నేడు భవనం కడుతున్నారని తెలిస్తే చాలు నా వాటా ఎంతని అడిగే స్థాయిలో కొందరు నాయకులు ఉండటం సిగ్గుచేటని గతంలో భీమవరం కౌన్సిల్ సమావేశంలోనే శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. దీని బట్టి వసూళ్ల పర్వం ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక కొన్ని పట్టణాల్లో కౌన్సిల్ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా భవన నిర్మాణం చేపడితే పునాదుల్లో నిలిచిపోవాల్సిందే. సంబంధిత సభ్యుడ్ని ప్రసన్నం చేసుకోవడానికి రూ. 25 వేల నుంచి రూ. 35 వేలు ఇవ్వాల్సిందే. అదే బహుళ అంతస్తు భవనం అయితే ప్రాంతాలను బట్టి చేయి తడపాల్సిందే.

పట్టణం	బీపీఎస్‌లో దరఖాస్తులు
ఏలూరు	695
భీమవరం	1151
తాడేపల్లిగూడెం	547
నరసాపురం	142
పాలకొల్లు	566
నిడదవోలు	122
కొవ్వూరు	242
తణుకు	1083



భీమవరంలో అనుమతులు లేని నిర్మాణంపై ఊచలు తొలగిస్తున్న సిబ్బంది

✷ ఇటీవల భీమవరం పట్టణంలో ఒక వ్యక్తికి పౌరసేవలు ఏవిధంగా అందుతున్నాయోనని ప్రభుత్వం నుంచి ఫోన్ వచ్చింది. ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకుంది ఆన్‌లైన్లోనే అయినా పట్టణ ప్రణాళికా విభాగం వారికి ముడుపులు సమర్పించుకున్న తర్వాతే పి పనివేగవంతం అయిందని చెప్పాడు. ఎవరిపై అయినా ఫిర్యాదు చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నిస్తే.. నా పని ఏదో రకంగా పూర్తి చేయించుకున్నాను. మళ్లీ ఆ అధికారి పొట్ట కొట్టడం ఎందుకులే అని చెప్పడం కొసమెరుపు.

✷ నిబంధనలను అనుసరించి పెంట్‌హౌస్ నిర్మాణానికి అనుమతులు ఉండవు. నేడు అత్యధిక భవంతులను పరిశీలిస్తే ఆకాశాన్నంటే స్థాయికి చేరిన తర్వాత మళ్లీ పెంట్‌హౌస్ నిర్మిస్తున్నారు. వీటిని కూల్చడం కుదరదు కాబట్టి ఎంతో కొంత అంటే రూ.లక్షలు ఇచ్చుకుంటున్నారు.

✷ భీమవరం పట్టణంలోని కొన్ని వార్డుల్లో నిర్మిత అక్రమ బహుళ అంతస్తు భవన నిర్మాణాల ముడుపుల విషయంలో ఘర్షణలు, వాటాల విషయంలో వాదోపవాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి.

నిబంధన ఇదీ.. ఇంటి నిర్మాణానికి సంబంధించిన అనుమతులకు పురపాలక సంఘాల చుట్టూ తిరగాల్సిన పని లేదని ప్రభుత్వం గతేడాది ఫిబ్రవరి నుంచి ఆన్‌లైన్లోనే దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. ఏపీడీపీఎంఎస్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో నిర్మాణ పరిధి వివరాలు, తాజా ఈసీ, స్థల ఛాయాచిత్రం, పన్నురశీదు, భవన నిర్మాణ ప్రణాళిక, యాజమాన్య వాంగ్మూలం, స్థల వివరాలు తెలిపే దస్తావేజులు, ఆటోక్యాడ్ ద్వారా తయారు చేసిన ఇంటి నిర్మాణ ప్రణాళిక ప్రభుత్వ పోర్టర్‌లోకి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

చేస్తున్న మోసం ఇదీ..

చాలామంది నిర్మాణ సమయంలో జీ ప్లస్ 1, జీ ప్లస్ 2 నిర్మాణానికి అనుమతి అంటూ దరఖాస్తు చేసుకుని ఆపై నిబంధనలు ఉల్లంఘించి జీ ప్లస్ 3, మరోవైపు పది అడుగుల సెట్‌బ్యాక్, సెల్లార్లలో అనుమతి లేకుండా నిర్మాణాలు, బహుళ అంతస్తు భవనాలకు 1.25 మీటర్లు తగ్గకుండా మెట్లు, జీ ప్లస్ 4 నిర్మాణాలకు అగ్నిమాపక అనుమతులు తప్పనిసరి కావడంతో వీటిని చూపకుండా, ఇందుకు సంబంధించిన రుసుములు చెల్లించకుండా భవనాలు నిర్మించేస్తున్నారు. ఒక అంతస్తు నిర్మాణమంటూ మరో రెండు అంతస్తులు అదనంగా నిర్మించేస్తున్నారు.

ముడుపులు విధానం ఇలా

✷ సాధారణంగా సెంటున్నర స్థలంలో భవనం నిర్మించాలంటే సంబంధిత ఏరియాను బట్టి కేవలం రూ. 7,500 చెల్లిస్తే సరిపోతుంది. అటువంటిది ముడుపుల రూపంలో రూ. 15 వేలు సమర్పించుకుంటున్నామని కొందరు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

✷ ఆన్‌లైన్లో అనుమతి పొందిన దరఖాస్తును పునఃపరిశీలన చేసి తిరిగి పంపేందుకు ముడుపులు తప్పనిసరి. ఆన్‌లైన్లో దరఖాస్తుకు రూ. 500, దరఖాస్తుపై ముద్రవేసేందుకు రూ.1000, దానిని పరిశీలించిన అధికారికి రూ.3వేలు, ఇలా భవన నిర్మాణ విధానం బట్టి ధర మారిపోతుంది. చిన్నపాటి భవనం అయితే రూ. 15 వేలు తప్పనిసరి. కొన్ని పట్టణాల్లో ఉన్నతాధికారులకు పంపాల్సి ఉందని కూడా సొమ్ములు వసూలు చేసిన వారున్నారని కొందరు నిర్మాణదారులు వాపోతున్నారు. దీంతో నిజాయితీగా పనిచేస్తున్న అధికారులకు మురికి తప్పడంలేదని బహిరంగ ఆవేదన వ్యక్తం చేస్తున్న అధికారులూ ఉన్నారు.

పరిశీలన

గత అయిదేళ్ల కాలంలో అనుమతుల్లేని భవనాలు పరిశీలిస్తే	
2013	169
2014	139
2015	210
2016	325
2017	45 (ఇప్పటివరకు)

ప్రత్యేక కార్యదళ తనిఖీలు అనుమతుల్లేకుండా భవనాలు నిర్మిస్తున్న వారి సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతుండటంతో ప్రభుత్వం 2014 వరకు నిర్మిత నిబంధనలు పాటించని భవనాలను బీపీఎస్‌లో క్రమబద్ధీకరించుకోవాలని అప్పట్నుంచి ఇప్పటివరకు గడువు కొనసా.. గిస్తూనే ఉంది. అయితే ఆ విధానాన్ని పట్టించుకోకపోవడమే కాకుండా, ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకుంటున్న కొందరు నిబంధనలు పాటించక పోవడంతో సంబంధిత భవనాలను గుర్తించి అక్రమ కట్టడాలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యదళాన్ని ఏర్పాటు చేసింది.

జిల్లాలో పరిశీలిస్తే.. జిల్లాలో గత కొంతకాలంగా పరిశీలిస్తే ఏటేటా అనమతుల్లేని భవనాలు సంఖ్య గణనీయంగా పెరుగుతోందని చెప్పొచ్చు.. బీపీఎస్ పథకంలో అక్రమాలను సక్రమం చేసుకునేందుకు దరఖాస్తులు చేసి పట్టించుకునే వారి సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటోంది. ఎప్పటికప్పుడు గడువు పొడిగిస్తుండటంతో ఇవి పరిష్కారానికి నోచుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.

చట్టం కఠినమే..

✷ నిబంధనలు పాటించని భవనయాజమానులపై 340(ఎ) పురపాలక చట్టం 1965ననుసరించి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే ఎప్పటికప్పుడు నోటీసులు జారీ చేస్తూ కాలం గడపుతుండటం నిబంధనలు పాటించని వారికి కలిసొస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ✷ భీమవరం రెండో పట్టణ పరిధిలో ఒక భవన నిర్మాణ యజమాని ఆన్‌లైన్లో భవన నిర్మాణానికి అనుమతి పొంది సెల్లార్‌లో అనుమతిలేకుండా నిర్మాణం చేపట్టడంతో పట్టణ ప్రణాళికాధికారులు చర్యలు తీసుకున్నారు.

✷ భీమవరం రెండో పట్టణ పరిధి శ్రీరాంపురంలో జీ ప్లస్ 4 భవన నిర్మాణానికి అనుమతి తీసుకుని పైభాగంలో మరో అంతస్తు నిర్మాణానికి అవసరమైన ఇనుప ఊచలు ఉంచడంతో వాటిని అధికారులు తొలగించారు.

నిబంధనలు పాటించాల్సిందే

ఇంటి నిర్మాణానికి తప్పనిసరిగా ప్లాన్ ఉండాల్సిందే. లేకుండా నిర్మిస్తే తొలగిస్తాం. ఎక్కడైనా నిబంధనలు పాటించడం లేదనే ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత పురపాలక సంఘాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. వారు పరిశీలించి అనుమతులు లేకుంటే తొలగించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆన్‌లైన్ విధానాన్ని నిర్మాణదారులు సక్రమంగా ఉపయోగించుకుంటే ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరమే ఉండదు.

- పీఎన్ఎస్ సాయిబాబా, పట్టణ ప్రణాళికా విభాగ ఆర్డీ

మా వాడే వదిలేయండి..

జిల్లాలోని ఏలూరు, భీమవరం పట్టణాల్లో అక్రమ కట్టడాలు తొలగింపు ప్రారంభించడంతో అధికారులకు ప్రజాప్రతినిధులు కొందరి నుంచి వచ్చే ఒత్తిళ్లతో ఏం చేయాలో అర్థంకాని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాలవైపు చూడకుండా ఉంటే విధుల్లో ఉండండి లేకుంటా బదిలీ కావచ్చంటూ కొందరు పెద్దల నుంచి ఆదేశాలు రావడంతో చేసేదేమీ లేక వెనుకాడిన అధికారులున్నారు. ఏదో చేశామన్నట్టుగా ఊచలు తొలగించి దస్త్రాల్లో చూపినవారున్నారు.

దెందులూరు

దేశసమగ్రతకు అందరూ సహకరించాలి

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: దేశ సమగ్రతకు అందరూ సహకరించాలని హోసన్నా మందిరం ఫాదర్ ఎం.దేవదాసు కోరారు. మండలంలోని ఏపూరులోగల హోసన్నా మందిరంలో ప్రార్థనా వీరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశంలో దేశం కోసం విశ్వాసులు చేయాల్సిన పలు విషయాల గురించి ఆయన వివరించారు.

అధ్వానంగా అంతర్గత రహదారులు

పెదపాడు, న్యూస్‌టుడే: కొనికి గ్రామంలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. రహదారులను మెరుగుపర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఉపాధి హామీ పనుల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచి గంపా రాంబ్రహ్మం తెలిపారు.



జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ సుశీల



మాట్లాడుతున్న గోకరాజు గంగరాజు



విద్యార్థులతో కరచాలనం చేస్తున్న సినీనటుడు వేణు



జెండా ఎగురవేస్తున్న తహశీల్దారు నజీముల్లాషా

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

భోగాపురం(పెదవేగి)న్యూస్‌టుడే: వేల మంది ప్రాణ త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నామని ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. పెదవేగి మండలం భోగాపురంలో కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు కుమారుడు భాస్కర్ నిర్మించిన భారీ జాతీయ పతాక స్థూపం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేలేరుపాడు మండలానికి చెందిన కీసరి బజారు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ దేశం కోసం వారు త్యాగాలు చేశారు. మనం ఏం చేస్తున్నామని ప్రతీ ఒక్కరు ఆలోచించాలన్నారు. స్వార్థం వీడి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. ఎమ్మెల్సీ ఆర్ సూర్యారావు మాట్లాడుతూ సేవ చేసే వ్యక్తులను దీవించాలన్నారు. అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆంధ్రప్రదేశ్ చీఫ్‌భరత్‌కుమార్ మాట్లాడుతూ శౌర్యం, పరాక్రమాలకు, గొప్ప సంస్కృతి సంప్రదాయాలకు భారత్ పెట్టింది పేరన్నారు. భగత్‌సింగ్, ఝాన్సీలక్ష్మీ భాయ్, స్వామి వివేకానంద, సీవీ రామన్, అబ్దుల్‌కలాం, జగదీష్‌చంద్రబోస్ తదితరులు దేశభక్తిని వివరించారు. కీసరి బజారు మాట్లాడుతూ విలీన మండలాల్లోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలిపి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేలా కేంద్రానికి సూచించాలని కావూరిని కోరారు. ఏడు మండలాల్లో స్థానికత పేరుతో ఎంతో మందికి అన్యాయం జరుగుతుందన్నారు. ఫాదర్ బాల మాట్లాడుతూ నిరంతరం దేశ భక్తిని పెంపొందించడంలో ఇక్కడ ఏర్పాటు చేసిన జెండా దోహదం చేస్తుందన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వేలాది మంది దీనిని తిలకిస్తారన్నారు. కావూరు సాంబశివరావు మాట్లాడుతూ త్యాగం అనే మాట మర్చిపోయారన్నారు. కనీసం సేవచేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారు ప్రభుత్వ నిధులను నిజాయతీగా ఖర్చు చేయాలన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సినీ నటుడు వేణు ప్రేక్షకులతో పాటు కూర్చున్నారు. విద్యార్థులతో కరచాలనం చేస్తూ అందరినీ ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, భాజపా మహిళా మోర్చ అధ్యక్షురాలు శరణాల మాలతీరాణి, కావూరి భాస్కర్, సీహెచ్. విక్రం కిషోర్, కె.సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు మండలంలో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలను ప్రజలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం, తహశీల్దారు కార్యాలయం వద్ద ఎంపీపీ పప్పల సుశీల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ ఎన్‌ఆర్ కిషోర్‌బాబు, ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు ముమ్మడి సక్కుకుమారి, గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. దెందులూరు మండల తెదేపా అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్(మిల్లుబాబు), తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ సిటిజన్ వడ్లపట్ల నాగభూషణంను సత్కరించారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకుని నినాదాలు చేస్తూ గ్రామంలో పర్యటించారు. దెందులూరులో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో వేణుగోపాల్, ఎంఈవో సత్యనారాయణ, ఆర్ఐ రాజారత్నం, ఎంపీటీసీ సభ్యులు కిషోర్‌కుమార్, దుర్గారావు, పలు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఏపూరు: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



చాటపర్రులో విద్యార్థులకు బహుమతుల పంపిణీ

పెదవేగి, భోగాపురం, లక్ష్మీపురం, దుగ్గిరాల(పెదవేగి)న్యూస్‌టుడే: 71వ స్వాతంత్ర్య దినోత్సవం పెదవేగి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెదవేగి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య పతాకావిష్కరణ చేశారు. తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు నజీముల్లాషా, పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ రామకోటేశ్వరరావులు పతాకావిష్కరణ చేశారు. లక్ష్మీపురంలోని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ఛైర్మన్ మాగంటి సురేంద్రనాధ్ చౌదరి పతాకాన్ని ఎగురవేశారు. దుగ్గిరాలలోని సెయింట్ జోసెఫ్ దంతవైద్య కళాశాలలో కరస్పాండెంట్ ఫాదర్ నెల్లి జార్జి, భోగాపురంలోని విజ్ఞాన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బీఎన్ఎస్ మణి, మేనజరు అప్పారావులు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పెదవేగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నోముల సంజీవరావును జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టరు భాస్కర్‌లు ప్రశంసా పత్రంతో సత్కరించారు. 2016-17లో పదో తరగతి, ఇంటర్‌లో నూరుశాతం ఫలితాలు సాధించినందుకు ఈ సత్కారం అందింది. గురుకుల పాఠశాలల కన్వీనరు మల్లెల డేవిడ్, అధ్యాపకులు, విద్యార్థులు అయనకు అభినందనలు తెలిపారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు వద్ద సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

దెందులూరు, సోమవరప్పాడు, గోపన్నపాలెం(దెందులూరు)న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఫలాలు ప్రతీ ఒక్కరికీ చేరువకావాలని న్యాయసేవ సహాయకులు చల్లపల్లి వెంకటేశ్వరరావు, గిరిజాదేవి అన్నారు. దెందులూరు మండలం సోమవరప్పాడులోని గ్రామ న్యాయ సంరక్షణ సలహా కేంద్రంలో స్వాతంత్ర్యదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. గోపన్నపాలెంలోని శ్రీసీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో వేడుకలను నిర్వహించారు. పర్యవేక్షకులు పతాకావిష్కరణ చేశారు. దెందులూరులోని డీఎడ్ కళాశాలలో జరిగిన వేడుకలలో సీనియర్ సిటిజన్ సుగ్గిశెట్టి సత్యనారాయణ జెండా ఎగురవేశారు. ఆయా చోట్ల దేశభక్తిని చాగుతూ పాటలు పాడారు. నృత్యాలు చేశారు.

పెదపాడు, న్యూస్‌టుడే: ఎంతో మంది త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం లభించిదని పెదపాడు ఎంపీపీ మోరు శ్రావణి పేర్కొన్నారు. పెదపాడు మండల పరిషత్తు కార్యాలయం వద్ద 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీపీ మోరు శ్రావణి, జట్పీటీసి సభ్యురాలు కూరపాటి మార్తమ్మలు మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవిస్తున్నామని, దేశం కోసం మనందరు పాటుపడాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని తహశీల్దార్ జి.జె.ఎస్.కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాను జడ్పీటీసి సభ్యురాలు కూరపాటి మార్తమ్మ ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఏపూరులోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణల్లో అందరినీ ఆకట్టుకున్నారు. ఆదిత్య బధిర విద్యాలయలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న మానవత సభ్యులు విద్యార్థులకు రూ.5 వేలు విరాళాన్ని అందించారు. పెదపాడులోని ప్రభాకర్ ఇండస్ట్రీస్‌లో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: వాడవాడలా స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, మువ్వన్నెల జాతీయ పతకాలను ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించారు. పాఠశాలల్లో విజేతలకు బహుమతులు అందచేశారు.

చాటపర్రు.. చాటపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచి దొడ్డిగర్ల భాగ్యశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు దాత మేడికొండ శ్రీనివాసరావు రూ.75వేలు నగదు ప్రోత్సాహకాలుగా అందచేశారు. మరో దాత వంకినేని శ్రీనివాసరావు పాఠశాలకు ఎలక్ట్రికల్ వైరింగ్ చేసేందుకు రూ.50 వేలు నగదు అందచేశారు. మరో దాత రూ.25వేలు విలువ చేసే కూలింగ్‌వాటర్ యంత్రపరికరం అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మట్టా రాజేశ్వరి, స్థానికులు జాస్తి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి దొడ్డిగర్ల భాగ్యశ్రీ జాతీయ పతాకం ఎగురవేశారు.

జాలిపూడి.. జాలిపూడిలోని గ్రామపంచాయతీ కార్యాలయం, ఆర్‌సీఎం పాఠశాల, గ్రామంలోని గాంధిబొమ్మ కూడలిలో సర్పంచి దాసరి నాగమల్లేశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు ఆరేమండ కనక నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మాదేపల్లి.. మాదేపల్లిలో సర్పంచి కోసూరి సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గుడివాకలంక.. గుడివాకలంకలో పంచాయతీ కార్యాలయం వద్ద, జడ్పీ, ప్రాథమిక పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచి ఘంటశాల లక్ష్మీకుమారి, గ్రామపెద్దలు, వార్డుసభ్యులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు అందచేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

స్వాతంత్ర్యదినోత్సవం నాడు కూడా ఇదేం పని?

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: స్వాతంత్ర్యదినోత్సవం నాడు కూడా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారింది. స్వాతంత్ర్యదినోత్సవం నాడు ఎక్కడా మద్యం, మాంసం విక్రయాలు నిర్వహించకూడదు. మద్యం విక్రయాలు జరగకుండా సంబంధిత అధికారులు పగడ్బందీ చర్యలు చేపట్టాలి. కానీ ఎటువంటి చర్యలు లేకపోవటంతో బడ్డీకొట్టుల్లో చాటు మాటుగా మద్యం విక్రయాలు జరిగాయి. రాత్రి పొద్దుపోయిన తరువాత నుంచి విక్రయాలు అధికమయ్యాయి. మద్యం విక్రయించే వారిపై సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. ఏలూరు మండలంలోని శ్రీపర్రు, చాటపర్రు, మాదేపల్లిలో, కొత్తూరు రోడ్డులో కూడా మద్యం విక్రయాలు జరిగాయి.

గ్రామ దర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే:

వడ్డిగూడెం (పెదపాడు),న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచి మోరు నాగరత్నమ్మ, నాయకులు మోరు రామరాజు, ఎంపీటీసీ సభ్యురాలు జి.నాగేంద్రరావు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.వి.రమణ, ఎస్ఎంసీ ఛైర్మన్ జి.యామిని, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చాటపర్రులోని ఓ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

ప్రత్తికోళ్లలంక , చాటపర్రు (ఏలూరు (గ్రామీణ) న్యూస్‌టుడే: ప్రత్తికోళ్లలంక: ఏలూరు వైభవ్, కొల్లేరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్తికోళ్లలంకలోని పాఠశాలల్లో స్వాతంత్ర్యదినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు దంతసంరక్షణ కిట్లు పంపిణీ చేశారు. వ్యక్తిత్వ వికాస పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాటపర్రు: చాటపర్రు లిటిల్ ఫ్లవర్‌స్కూలులో స్వాతంత్ర్యదిన, కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి విమ్యాక్స్2	గ్రీన్‌కార్డు
అంబిక లిటిల్	టాయిలెట్
అంబిక డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అంబికామినీ	జయ జనాకి నాయక
సత్యనారాయణ మినీ	గౌతమ్‌నంద
సత్యనారాయణ	లై
సాయిబాలాజీ	లై
బాలాజీ	జయ జనకి నాయక
క్రాంతి	జయ జనకి నాయక

దెందులూరు

చంద్రన్న బీమా మంజూరు



చంద్రన్న బీమా మొత్తాన్ని అందిస్తున్న సురేంద్రనాథ్ చౌదరి, పెద్దిరాజు, జ్యోతి

సోమవరప్పాడు, వీరభద్రపురం (దెందులూరు) న్యూస్‌టుడే: దెందులూరు మండలం సోమవరప్పాడు, వీరభద్రపురం గ్రామాల్లోని ఇద్దరికి చంద్రన్న బీమాలో నగదు మంజూరు అయ్యింది. ఉప్పే విజయబాబు చనిపోగా అతని భార్య ఆశకు, రాగోలు దుర్గారావు చనిపోగా అతని భార్య నాగమణికి ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున వచ్చింది. ఈ మొత్తాన్ని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, సర్పంచి సరిగే పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యురాలు అల్లు జ్యోతిలు మంగళవారం అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి కుటుంబరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్‌లు అందిస్తా

పోతునూరు(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం పోతునూరులోని ఉన్నత పాఠశాలకు ఐదు కంప్యూటర్‌లు అందిస్తానని దాత, ఎన్ఆర్ఐ చలసాని మల్లికార్జునరావు తెలిపారు. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కంప్యూటర్‌లతో పాటు రాత్రిపూట కాపలాకు ఒకరిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా రాయల్ ఎన్‌ఫీల్డు సంస్థ వారు మొక్కలు నాటడంతో పాటు వాటి రక్షణకు గార్డులు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ రంగారావు, ఎంపీటీసీ సభ్యులు ధన్యకుమార్, లక్ష్మీపార్వతి, సహకార సంఘం అధ్యక్షులు డీఎన్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

పోతునూరు(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం పోతునూరులో కృష్ణుని గ్రామోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యాదవులపేటలో ఉన్న కృష్ణుని ఆలయం నుంచి తీన్‌మార్ డప్పులు, కోలాట నృత్యాలతో గ్రామోత్సం మొదలయ్యింది. మండపం కూడలి, లక్ష్మీపురం, బస్టాండు, కొత్తూరు ప్రాంతాల్లో సాగింది. యువకులు నృత్యాలు చేస్తూ గ్రామోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. కానుకలు సమర్పించారు. ఉత్సవ కమిటీ పర్యవేక్షణలో గ్రామోత్సవం సాగింది.



శిథిలమైన ఎంపీడీవో కార్యాలయం పైకప్పు



తహశీల్దార్ కార్యాలయం ఇలా...

పట్టించుకోండి... పరిష్కరించండి?

పెదపాడు, న్యూస్‌టుడే

జిల్లాకేంద్రమైన ఏలూరుకు కూతవేటు దూరంలో ఉన్న పెదపాడులో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇవి పాలకుల పనితీరును ప్రశ్నిస్తున్నాయి. పలు ప్రభుత్వకార్యాలయ భవనాలు శిథిలావస్థకు చేరాయి. మండలానికి వెన్నెముకలాంటి మండల పరిషత్తు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. సమితి కాలంలో నిర్మించిన ఈ భవనం పూర్తిగా శిథిలం కావడంతో సిబ్బంది బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లతీస్తున్నారు. దీన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. కానీ ఇంతవరకు భవననిర్మాణాన్ని ప్రారంభించేందుకు ఇంత వరకు చర్యలు చేపట్టలేదు.

☛ తహశీల్దార్ కార్యాలయాన్ని శిథిలమైన గోదాములో నిర్వహిస్తున్నారు. ఇది పనికిరాదని నిర్ణయించినా దానినే గత్యంతరం లేని పరిస్థితుల్లో తహశీల్దార్ కార్యాలయంగా కొనసాగిస్తున్నారు. ఇది పూర్తిగా కూలే స్థితిలో ఉన్నా కీలక మైన రెవెన్యూ దస్త్రాలు వర్షానికి భవనం కారుతూ తడుస్తూ పాడవుతున్నాయి. అయినా వీటి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. నూతన భవనం నిర్మించేందుకు కనీసం ప్రతిపాదనలు కూడా పంపలేదంటే పరిస్థితి ఎంత దిగజారిందో అవగతం చేసుకోవచ్చు.

☛ గాంధీవనంలోని సురక్షిత మంచినీటి ట్యాంక్ శిథిలమై దశాబ్దకాలం గడిచిపోయింది. ఇది ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. దీన్ని తొలగించి నూతన ట్యాంక్‌ను నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోలేదు. కనీసం ప్రతిపాదన కూడా పెట్టలేదు. కాలనీని ఆనుకొని ఉన్న ఫ్లోట్రీఫామ్ కారణంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. దీని కారణంగా కాలనీవాసులకు అనారోగ్య పరిస్థితులు దాపురించాయి. పలుమార్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదు. పెదపాడు గ్రామాన్ని ఇంకా అనేక సమస్యలు వెంటాడుతున్నాయి.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం

శిథిలమైన కార్యాలయ భవనాల విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకెళతాం. నూతన భవనాల నిర్మాణం అవసరం గురించి వివరిస్తాం. నిధులు మంజూరు చేసేలా ప్రజాప్రతినిధులచే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తా.

-ఎస్.ఆశీర్వాదం, ఎంపీడీవో, పెదపాడు



మాట్లాడుతున్న బ్రహ్మకుమారి ప్రతినిధులు

విశ్వశాంతి కోసం అందరూ పాటుపడాలి

పెదపాడు, న్యూస్‌టుడే: విశ్వశాంతి కోసం అందరూ పాటు పడాలని బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయ ప్రతినిధులు కోరారు. ఈవిద్యాలయ పెదపాడు శాఖ 3వ వార్షిక వేడుకల పెదపాడు కార్యాలయంలో మంగళవారం జరిగాయి. పెదపాడు శాఖ ప్రతినిధి సూర్యకుమారి ఆధ్వర్యంలో శాంతి ప్రవచనాలను ప్రతినిధులు వివరించారు. ప్రపంచం మొత్తం మనుగడ సాధించాలంటే అందరూ శాంతి కాముకులుగా ఉండాలన్నారు. అందరినీ నడిపించేది శివపరమాత్మ సదాశివుడేనని వారు పేర్కొన్నారు. అనంతరం 267 మంది అనాధ వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఏలూరు శాఖ ప్రతినిధులు లావణ్య, రమేష్, కృష్ణారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రోడక్ట్స్ ✆ 93923 71493.

శ్రీ గాయత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయిక్రష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయిఏజెన్సీస్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెల 20 వేలు పైగా ఆదా, బై బ్యాక్ అగ్రిమెంట్. ప్రై. ఇంజినీరింగ్ కం., విజయవాడ. 88972 67259.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

EDUCATION

WANT to become owner of a School? Sanskriti Global Preschool is offering Franchisee. Investment 3 to 6 Lacs★. Good Returns. Contact: 99893 36129/ 84660 49123.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776.

PEOPLE CARE

OLD AGE HOME

సత్యం ఓల్డేజ్ హోం సత్రంపాడు, ఏలూరు, వృద్ధులు, పక్షవాతం మంచాన ఉన్నవారికి అన్ని సదుపాయాలతో సం॥ 8465922333/ 7288954321.

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

FLAT FOR SALE

1 లక్షకే తూ॥పే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ సల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఏవరికైనా!!! 93937 22222, 93942 36699.

PLOT FOR SALE

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 99493 73454.

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

REPAIRS

LED, LCDలు A/cలు ఫ్రిజ్‌లు, మైక్రోఓవెన్స్ అన్ని కంపెనీల సీనియర్ టెక్నీషియన్‌తో మీఇంటి వద్దనే రిపేరు Specialist: LED, LCDలు గ్యారంటీగా చేయబడును, బాలాజీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036.

TO-LET

ఏలూరు- న్యూఅశోక్ నగర్‌లో సూర్య అపార్ట్‌మెంట్ ప్రక్కన దేవి బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ 2 బెడ్‌రూమ్ ఫుల్లీ ఫర్నీష్డ్ ఈస్ట్‌ఫేసింగ్ అద్దెకు కలదు. ✆ 98854 09058.

COMMERCIAL

మంగళి పాపులు (సెలూన్) రెండు ఏలూరు 1, 2 టౌన్‌లలో రన్నింగ్‌లో ఉన్న ఫర్నీచర్స్‌తో సహా ఉన్నవి ఉన్నట్లుగా అద్దెకి ఇవ్వబడును. Con: 78937 66903.

గొల్లపాలెం సెంటర్‌లో 40" పొడవు 15" వెడల్పు గల బిల్డింగ్ బ్యాంకులకు, ఆఫీసులకు, షాపులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 95056 11333.

ఏలూరు- N.R. పేట - ఫైర్‌స్టేషన్ సెంటర్ (9X27 అ॥) గల షాపు కార్పొరేట్ కంపెనీస్, ఇన్సూరెన్స్ ఆఫీసులకు కార్ పార్కింగ్ గలది అద్దెకు కలదు. ✆ 98486 11744.

ఏలూరు- పవరుపేట కరూర్‌వైశ్య బ్యాంక్‌రోడ్‌లో గ్రౌండ్ & 1st ఫ్లోర్ ఒక్కొక్క ఫ్లోర్ 2000 sftల బ్యాంక్స్, ఫైనాన్స్, హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్స్‌కు, షాప్స్‌కు అన్ని వసతులుగల బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర॥ 94407 66789.

JOBS

Indian Homestores Supermarkets in EG & WG Dists. Walk-in- Interviews for Trainee. Branch Managers/ Exp. Branch Managers- 12,000/- to 15,000/- (CTC), Trainee Asst. Branch Managers- 8000/- to 10,000/- (CTC). ESI & PF. Cont. ✆ 87909 22667, 87909 22668, 87903 22772.

Direct Job for Freshers Earn 10,000/- PM With Free Accomm, Age: 18-28. Qly: Inter or Any Degree/ Diploma ✆ 74166 37956.

Job Supported Medical Coding & CPC Training for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Vizag. 9032795333.

JOB for freshers. Required freshers in MNC. (Age below 27), Earnings upto 15000, Qul: Any, Free Accommodation. Cont: Anjali, ✆ 91003 60506.

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కంలో హెల్పర్స్, ప్యాకర్స్, సెక్యూరిటీ, టెలికాలర్స్ కావలెను. జీతం 12,600/- to 18,000/- ✆ 7661801231.

శ్రీకృష్ణ సుజుకి: ఏలూరు, JRG, H.ఐంగ్నన్, తణుకు, BVM, TPG బ్రాంచ్‌కు సేల్స్ మేనేజర్స్ (3 సం॥ అనుభవం), & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 93937 94846.

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000-16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

ఏలూరు R.R.పేట గోసంరక్షణ సమితిలో పనిచేయుటకు సూపర్‌వైజర్ కమ్ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. వసతి ఏర్పాటు చేయబడును. ✆ 08812-235518, 77025 84465.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 8 వేలు, భో+వసతి ఫ్రీ. సం॥ పాస్టర్ శామ్యేల్. ✆ 95736 02911/ 83418 26233.

పద్మప్రియ ఫైనాన్స్‌లో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్, టెలికాలర్స్ కావలెను. ఇంటర్వ్యూ: 16.8.17 (బుధ) టైమ్: 10 am to 5 pm. 1st ఫ్లోర్, గాడేవారివీధి, వసంత మహల్ ఎదురు, పవర్‌పేట్, ఏలూరు. ✆ 93924 88877, 88855 73992.

ఏ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌ఛార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం + రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201.

రాజమండ్రి, తంటికొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMsలో సెక్యూరిటీ గార్డ్స్, సూప॥, డ్రైవర్స్ - జీ. 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

గోపాలపురం హోండా షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. కాంటాక్ట్: 80963 56644, 73860 23457.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

ఏలూరు మిని బైపాస్‌లో నూతనంగా ప్రారంభిస్తున్న లీలా శ్రీకృష్ణ ఆటో ఏజెన్సీస్‌లో చేయుటకు I.T.I. ఎలక్ట్రికల్ ఫ్రెషర్స్/అనుభవం, 5 సం॥ అనుభవంగల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 93468 12178.

సేల్స్ బాయ్స్ మరియు సేల్స్ గర్ల్స్ కావలెను. ఏలూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు కావలెను. పూర్తి వివరాల కొరకు సంప్రదించగలరు. సెల్: 77805 33440.

గిటారు, కీబోర్డు, వయోలిన్, స్పోకెన్ ఇంగ్లీషు నేర్పించడానికి టీచర్స్ కావలెను. నిడదవోలు, తణుకు, తాడేపల్లిగూడెం. Cont: 88862 78811.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిం దిగా పాఠకులకు సూచిం చడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసు కుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధ మైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందిం చిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రక టనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడి(గుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.57 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.57 పై॥

అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

గుర్వాయిగూడెం(జంగారెడ్డిగూడెం(గ్రామీణ), న్యూస్‌టుడే: గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామివారి క్షేత్రం మంగళవారం భక్తుల తాకిడితో సందడిగా మారింది. ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం వెంకటాచార్యులు ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని అలంకరించారు. తమలపాకులతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి విచ్చేసి ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. 1280 మంది భక్తులు నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 4.30 గంటల సమయానికి పూజా టిక్కెట్లు, ఫొటోలు, ప్రసాదాలు, నిత్యాన్నదాన విరాళాల రూపంలో రూ.1,59,217 ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ యిందుకూరి రంగరాజు తెలిపారు.



తమలపాకుల పూజలలో పాల్గొన్న భక్తులు

అంబికామాతకు లక్ష గాజుల పూజ

సత్రంపాడు (ఏలూరు ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: శ్రావణ మంగళవారం సందర్భంగా సత్రంపాడులోని అంబికామాత ఆలయంలో అమ్మవారికి లక్ష గాజులతో విశేష పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహక ధర్మకర్త అంబికా కృష్ణ కుటుంబ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. సత్రంపాడు సౌభాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారిని విద్యాలక్ష్మిగా అలంకరించి సహస్రనామ కుంకుమ పూజలు చేశారు.



ప్రాణం తీసిన మద్యం

గిరిజన వృద్ధుడి దారుణహత్య

కన్నాయిగుట్ట (వేలేరుపాడు), న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట గ్రామంలో గిరిజన వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కారం పెదముత్యాలు (70) మంగళవారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని తన వరి పొలంలోకి వెళ్లాడు. అనంతరం అదే గ్రామానికి చెందిన వరుసకు కొడుకైన కారం బంగారుబాబు అనే వ్యక్తి అతని వెంట వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఇద్దరూ కలిసి మద్యం తాగుతూ మాటామాట పెరిగి గొడవ జరిగింది. బంగారుబాబు తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడికి పాల్పడ్డాడు. మెడపై నరకడంతో పెదముత్యాలు తల, మొండెం తెగిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై బీఎం వెంకటరాజా తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుక్కునూరు సీఐ చిరంజీవి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

రేపటి నుంచి పవిత్రోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఉపాలయమైన లక్ష్మీపురం సంతాన జగన్నాథ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించను న్నట్లు ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు తెలిపారు.

రహదారి ప్రమాదంలో ఒకరి దుర్మరణం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం - కొయ్యలగూడెం గ్రామాల మధ్య జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎఎస్సై కె.నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చెందిన సాంబయ్య అతని బావమరిది పెట్ల భిక్షపతితో కలిసి విజయనగరం జిల్లా ఆలమంద నుంచి 12 ఆవులతో స్వగ్రామం వెళ్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున కొయ్యలగూడెం దాటిన తర్వాత రహదారి పక్కన లారీని ఆపారు. ఆవులను చూసేందుకు ట్రక్కులోకి ఇద్దరూ వెళ్లారు. అదే సమయంలో వెనుక వచ్చిన మరో లారీ వేగంగా ఆవులు ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ తిరగబడటంతో అందులోని ఆవులు మీదపడి సాంబయ్య మరణించాడు. భిక్షపతికి స్వల్ప గాయాలయ్యాయి. రెండు ఆవులు కూడా మృత్యువాత పడ్డాయి.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)


(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -74, రిటైల్ ధర -88, చికెన్ విత్ స్కిన్ - 123, చికెన్ స్కిన్‌లెస్ - 145

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	8,200
పాత కాయ చిన్నసైజు	7,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	9,000
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురిడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	- రూ.110
బొచ్చె	- రూ.110
మోసు	- రూ.65
ఫంగస్	- రూ.60
కొర్రమేను	- రూ.400
పండుగొప్ప	- రూ.450
పీతలు	- రూ.600

వెనామీ రొయ్యలు

20 కౌంటు	- రూ.720
30 కౌంటు	- రూ.430
40 కౌంటు	- రూ.380
50 కౌంటు	- రూ.330
60 కౌంటు	- రూ.310
70 కౌంటు	- రూ.280
80 కౌంటు	- రూ.270
90 కౌంటు	- రూ.260
100 కౌంటు	- రూ.230


పేదరికం నిర్మూలనే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి) అందించామన్నారు. జిల్లాలో 17,601 భూసార పరీక్షలు నిర్వహించి 66 వేల భూసార పరీక్షా కార్డులను 2 లక్షల మంది రైతులకు అందించామని, సూక్ష్మ పోషక లోపాలను సవరించేందుకు 155 లక్షల విలువ గల సూక్ష్మ పోషకాలను అందించామన్నారు. ఖరీఫ్‌లో రూ. 2,016 కోట్లు సాధారణ రైతులకు, రూ. 112 కోట్లు కౌలు రైతులకు రుణాలుగా అందించామన్నారు. జిల్లాలో 4.95 లక్షల మంది రైతులకు రెండు విడతలుగా రూ. 929 కోట్ల రుణమాఫీ సొమ్మును వారి ఖాతాలకు జమచేశామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద రూ. 70 కోట్ల విలువైన యంత్రాలను 32 వేల మంది రైతులకు అందించామన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట..

మహిళాసంక్షేమానికి, సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని దీనిలోభాగంగా జిల్లాలో 43 వేల స్వయం సహాయక సంఘాలకు రూ. 987 కోట్లు రుణాలుగా అందిస్తున్నామని, స్త్రీనిధి పథకం కింద 16,500 మందికి రూ. 80 కోట్లు రుణాలుగా అందించామని మంత్రి పేర్కొన్నారు. రుణమాఫీ పథకం ద్వారా జిల్లాలో 6.60 లక్షల మందికి రూ. 395 కోట్లు పెట్టుబడి నిధిగా అందించామని వెల్లడించారు.

▲ అన్న సంజీవని కింద జిల్లాలో 66 జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసి తక్కువ ధరకే మందులు అందిస్తున్నామని మరో వంద దుకాణాలు ఏర్పాటుకు కృషిచేస్తున్నామని చెప్పారు. ▲ జిల్లాలో 3.80 లక్షల మంది పేదలకు ప్రతీ సంవత్సరం రూ. 500 కోట్లు సామాజిక పింఛన్లుగా అందిస్తున్నామని, చంద్రన్న బీమా కింద క్లయిమ్‌లను 15 రోజుల్లో పరిష్కరించాలనే లక్ష్యంతో ఇప్పటికి 4600 పరిష్కరించామని చెప్పారు. ▲ అసంఘటిత రంగంలో ప్రమాదవశాత్తూ మరణించిన 141 కార్మిక కుటుంబాలకు రూ. 5 లక్షల వంతున రూ. 7.10 కోట్ల మేర బీమా అందించామన్నారు. నిర్మాణరంగంలో ప్రమాదవశాత్తూ మరణించిన 35 మంది కుటుంబాలకు రూ. 1.10 కోట్లు ఆర్థికసాయం అందించామన్నారు. ▲ జిల్లాలో సమగ్ర మంచినీటి సరఫరా పథకం, నాబార్డు, జాతీయ గ్రామీణ మంచినీటి పథకం, నాన్ సీఆర్ఎఫ్ పథకాల ద్వారా రూ. 147 కోట్ల విలువైన మంచినీటి పథకాలు నిర్మిస్తున్నామని, జిల్లాలో మంచినీటి కుళాయిల ఏర్పాటుకు రూ. 560 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ▲ సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంలో జిల్లాలో 12.12 లక్షల కార్డుదారులకు నిత్యావసరాలను వివిధ రంజాన్ తోఫా, సంక్రాంతి, క్రిస్మస్ కానుకలుగా అందించామన్నారు. ▲ ప్రతీ పేదకు గృహం అందించాలన్న లక్ష్యంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 82 కోట్లతో 9,600 గృహాలు నిర్మించామని, ఎన్టీఆర్ గృహపథకం కింద 33 వేల గృహాలు నిర్మిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద 19 వేల గృహాలను, ప్రధాన మంత్రి ఆవాస యోజన కింద 7300 గృహాలను, అందరికీ ఇళ్లు అనే పథకం కింద జిల్లాలో 26 వేల గృహాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ▲ జిల్లాలో శిశు మరణాలు తగ్గించేందుకు 33 పీహెచ్‌సీలను, 24 ప్రసూతి వైద్య కేంద్రాలను తీర్చిదిద్దామని ప్రసవానంతరం తల్లి, బిడ్డను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా 22 వేల మంది బాలింతలను ఉచితంగా ఇంటికి చేర్చామన్నారు.



ప్రసంగిస్తున్న మంత్రి పుల్లారావు

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

జిల్లాలో 3236 పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 3.22 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని సర్వ శిక్ష అభియాన్ పథకం పాఠశాలల్లో అదనపు తరగతిగదులు మరుగుదొడ్లు, వంటగదులు, ప్రహారీలు నిర్మిస్తున్నామని ఇన్‌ఛార్జి మంత్రి అన్నారు.

▲ జిల్లాలో 170 ఎస్టీ, బీసీ, వసతిగృహాల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఎస్టీ సంక్షేమ శాఖ ద్వారా ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలుగా 30 వేల మందికి రూ. 18 కోట్లు మంజూరు చేశామన్నారు. విదేశీ విద్యకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఒకొక్కరికి రూ.10 లక్షలు చొప్పున 9 మందికి రూ. 90 లక్షలు, బీసీలకు ఇదే పథకం కింద రూ. 2 కోట్లు అందించామన్నారు. బీసీ సంక్షేమంలో 64 వేల మంది విద్యార్థులకు రూ. 105 కోట్ల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంటు కింద అందిస్తున్నామన్నారు. ▲ కాపు కార్పొరేషన్ ద్వారా 9 వేల మంది లబ్ధిదారులకు రూ. 90 కోట్లు మంజూరు చేశామని, బీసీ సహకార సంఘాల్లో 2,803 మందికి రూ. 28 కోట్లు రాయితీ అందించామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా జిల్లాలో రూ. 328 కోట్లతో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు నిర్మిస్తున్నామన్నారు. ▲ 909 పంచాయతీల్లో రూ. 137 కోట్ల 14వ ఆర్థికసంఘం నిధులతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జడ్పీ ద్వారా రూ.20 కోట్లతో సీసీ రోడ్లు, భూగర్భడ్రైనేజీ పనులు మంజూరు చేశామన్నారు. 29 తాగునీటి పథకాల నిర్వహణ పనులకు రూ. 18 కోట్లు మంజూరు చేశామన్నారు. ▲ జిల్లాలో ఉచిత ఇసుక విధానం ద్వారా 19 రీచ్‌ల నుంచి 13 లక్షల ఘనపు మీటర్ల ఇసుకను అందించామన్నారు. ▲ జిల్లాలో పరిశ్రమల స్థాపనకోసం 16 వేల ఎకరాల అటవీభూముల డీనోటిఫై దస్త్రం పరిష్కరించి పారిశ్రామీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. నూతన పారిశ్రామిక పెట్టుబడులు విధానం ద్వారా 130 పరిశ్రమలకు రూ. 18 కోట్ల రాయితీలు అందించామన్నారు. ఔత్సాహిక పారిశ్రామి వేత్తలను ప్రోత్సహించేందుకు ఏకగవాక్ష విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ▲ జిల్లాలో పర్యాటకానికి అవకాశం ఉన్న పాపికొండలు, కొల్లేరు, నర్సాపురం, ఎర్రకాలువ జలాశయం ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, గోదావరి వెంట పర్యాటక ప్యాకేజీలు, రిసార్టులు ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, నియోజకవర్గస్థాయిలో రూ. 26 కోట్లతో క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ▲ ఖేలో ఇండియా పోటీల్లో జిల్లా జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయపోటీలకు ఎంపికయిందన్నారు. ప్రభుత్వ పథకాలు అమలుకు కృషిచేస్తున్న కలెక్టర్ కాటంనేని భాస్కర్‌ను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న డీఐజీ రామకృష్ణ, ఎస్పీ రవిప్రకాష్‌లను అభినందిస్తూ విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసులకు ఆయన జోహార్లు అర్పించారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న తన సహచర మంత్రి వర్గ సభ్యులు పితాని సత్యనారాయణ, కేఎస్ జవహర్, పైడికొండల మాణిక్యాలరావు, ప్రభుత్వ విప్‌లు చింతమనేని ప్రభాకర్, అంగర రామ్మోహన్, జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, స్వచ్ఛందసంస్థలు, పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఐజీ రామకృష్ణ, ఎస్పీ రవిప్రకాష్, సంయుక్త కలెక్టర్ కోటేశ్వరరావు, జిల్లా అధికార్లు, బ్యాంకర్లు, పోలీసులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడమే లక్ష్యం..

రాష్ట్రంలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని, దీనిలో భాగంగా నిర్మాణమవుతున్న పోలవరం ప్రాజెక్టు పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని వచ్చే ఏడాది నాటికి పూర్తిచేసి గ్రావిటీ ద్వారా నీరు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కంకణబద్ధులై ఉన్నారని గుర్తుచేశారు. నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అత్యుత్తమమైన ప్యాకేజీని అందిస్తామని, ఇదే స్ఫూర్తితో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని కూడా నిర్ణీత సమయంలో పూర్తిచేస్తామని ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా ఈ సీజన్‌లో 29 టీఎంసీలు వ్యవసాయానికి అందించామని పేర్కొన్నారు.

▲ డెల్టా ఆధునికీకరణకు రూ. 686 కోట్లు ఖర్చు పెట్టామని, యనమదుర్రు, ఎర్రకాలువల అభివృద్ధి పనులు, తమ్మిలేరు ప్రాజెక్టు ఆధునికీకరణ పనులను రూ. 210 కోట్లతో చేపట్టామన్నారు. 952 చిన్ననీటి చెరువుల్లో పూడికతీత, మరమ్మతు పనులు రూ. 172 కోట్లతో చేపడుతున్నామన్నారు. రూ. 114 కోట్లతో గొలుసుకట్టు చెరువు పనులు చేపడుతున్నామని, 38 చెక్‌డ్యాం నిర్మాణ పనుల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ▲ జిల్లాలో 1.47 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, ఆయిల్‌ఫాం, కోకో సాగులో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉందని వెల్లడించారు. రూ. 16 వేల కోట్ల ఆదాయం ఆర్జించేలా చేపలు, రొయ్యలు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించుకున్నామని, ఆక్వా పరిశ్రమలో జిల్లా రెండోస్థానంలో ఉందని, మత్స్యకారులకు రూ. 10 కోట్లతో మెరైన్ ఫైబర్ బోట్లు, మోటారు పడవలు, వలలు, చేపల రిటైల్ మార్కెటింగ్ కోసం వాహనాలు, ఐస్‌బాక్సులు రాయితీపై అందించామని వెల్లడించారు. ▲ ఎన్టీఆర్ జలసిరి కింద 1169 వ్యవసాయ బోర్లకు విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచామని చెప్పారు. ▲ జిల్లాలో పాల ఉత్పత్తిని పెంచేందుకు సునందిని పథకం కింద 700 మేలుజాతి దూడలను అందిస్తున్నామని పశుగ్రాసానికి ఎటువంటి కొరత లేకుండా చూడటానికి 554 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఇసుకాసురుల ఆగడం.. రుసుముల జులుం..!

(మొదటిపేజీ తరువాయి) వసూలు చేస్తున్నారు. దీనిపై కొవ్వూరు ఆర్డీవో బి.శ్రీనివాసరావు మూడు, నాలుగు రోజుల కిందట ఔరంగబాద్ ర్యాంపు వద్ద ఆకస్మిక తనిఖీ చేసి... ఇసుక ప్రజలకు అందుతున్న తీరుపై పరిశీలించగా అక్కడ జరుగుతున్న తంతు చూసి అవాక్కయ్యారు. యూనిట్‌కు రూ.800 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, అక్కడ మాత్రం యూనిట్ ఇసుకను రూ.1000 నుంచి రూ.1400 వరకు అవకాశాన్ని బట్టి వసూలు చేసేస్తున్నారు. అక్కడ ఆర్డీవో పరిశీలనలో వారు దొరికారు కాబట్టి దొంగలయ్యారు. కానీ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న తంతు కూడా అదే. ఎక్కడ ప్రజలకు ఇసుక ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకు సక్రమంగా అందడం లేదు. ప్రస్తుతం ఇసుకకు ఇబ్బందులతో పాటు, అధిక రుసుముల వసూలు దర్జాగా సాగుతుంది. అయినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో సామాన్య ప్రజలకు లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదనే చెప్పవచ్చు.

అయినా తప్పని ఇబ్బందులు

ఇసుక కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని సైతం వదులుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ గతేడాది ఫిబ్రవరి నెలలో ఇసుకను ఉచితంగా అందిస్తున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆ నిర్ణయాన్ని కూడా అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. గోదావరిలో ర్యాంపుల నిర్వహణ పేరుతో దోచుకతిన్నారు. దీంతో ఉచితం ముసుగులో ఇసుకను అక్రమార్కులు దోచుకోవడంతో ప్రజలకు కలిగిన మేలు కన్నా అక్రమార్కులకే ఉచిత ఇసుక వరంగా మారింది. ప్రస్తుతం ప్రభుత్వం ఇసుక రవాణాకు సంబంధించి రుసుములు ఖరారు చేసింది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరికి అదనపు జలాలు వచ్చి చేరుతున్నాయి. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి అదనపు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజీ దిగువన ఉన్న ర్యాంపులు పూర్తిగా మూతపడ్డాయి. గోదావరికి వరదల ముందే అక్రమార్కులు వివిధ ప్రాంతాల్లో ఉచితంగా వచ్చిన ఇసుకను గుట్టలను అక్రమంగా నిల్వ చేసి అధిక ధరలకు విక్రయించి లాభపడ్డారు. దానిపై గతనెల 29న 'అక్రమార్కులకు... కాసుల'వరద'..!' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు పలు ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ చేసిన గుట్టలపై దాడులు నిర్వహించి నిడదవోలు మండలం పందలపర్రులో అక్రమంగా నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తుండగా 25 యూనిట్‌ల ఇసుకను పోలీసులు స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశారు. ఉచిత ఇసుక విధానం వల్ల అంతగా లాభం లేదని గుర్తించిన ప్రభుత్వం ఇసుకతో పాటు, రవాణాకు రుసుములు ఖరారు చేశారు.

రవాణా భారం

◆ ప్రస్తుతం ఇసుక ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వెనుక మాత్రమే పడవల ద్వారా రవాణా జరుగుతుంది. దీనిపై ప్రస్తుతం ఇసుక రవాణా రుసుములు ఖరారు చేశారు. ఇసుక యూనిట్ ధర రూ.750 కాగా, రవాణా రుసుములు దూరాన్ని బట్టి నిర్ణయించారు. ◆ కొవ్వూరు నుంచి నిడదవోలుకు పడవ రవాణా ఖర్చుల కింద యూనిట్‌కు రూ.250 నిర్ణయించారు. అంటే రెండు యూనిట్ల లారీ ఇసుకకు రూ.1500లు, పడవ రవాణా ఖర్చులకు రూ.500ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. అది కేవలం పాయింట్ వరకు మాత్రమే. అక్కడి నుంచి వినియోగదారుడు తమ ఇంటికి ఇసుకను పట్టుకు వెళ్లాలంటే కిమీకు రూ.80ల వరకు లారీలకు చెల్లించాల్సి ఉంటుంది.

◆ నిడదవోలు నుంచి తాడేపల్లిగూడెంకు రెండు యూనిట్ల లారీ ఇసుక చేరాలంటే ఇసుక ధర, పడవ రవాణా ఖర్చులు రూ.2000 , కిమీకు రూ.80ల చొప్పున రూ.2000లు కలిపితే సుమారు రూ.4వేల వరకు వినియోగదారుడికి ఖర్చవుతుంది.

◆ ఏలూరుకు అయితే రూ.2వేలుగా ధర నిర్ణయించారు. అయితే ప్రస్తుతం ఏలూరు వరకు పడవలు వెళ్లే పరిస్థితి లేదు. గతంలో అయితే గుండుగొలను వరకు వెళ్లేవి. ప్రస్తుతం తాడేపల్లిగూడెం వరకు మాత్రమే పడవల్లో ఇసుక రవాణా జరుగుతుంది. అక్కడి నుంచి ఏలూరు సుమారు 45 నుంచి 50 కిమీల వరకు ఉంటుంది. అంటే రెండు యూనిట్ల ఇసుక, రవాణా ఖర్చులు కలిపితే రూ.4000లు అవుతుంది. అక్కడి నుంచి లారీలో ఇసుకను తీసుకెళ్లేందుకు రూ.4వేల వరకు అవుతుంది. అంటే రెండు యూనిట్ల లారీ రూ.8వేల వరకు వ్యయం అవుతుంది. ◆ భీమవరానికి యూనిట్ ఇసుక, పడవ రవాణా ఖర్చులకు రూ.1700లుగా నిర్ణయించారు. రెండు యూనిట్ల ఇసుకకు రూ.3400లు అవుతుంది. అక్కడి నుంచి చుట్టుపక్కల గ్రామాలకు చేరాలంటే మరో రూ.2000ల వరకు ఖర్చవుతుంది.

విధానం ఏదైనా..

రవాణా ఖర్చులు ప్రస్తుతం వినియోగదారులకు భారంగానే ఉన్నాయని చెప్పవచ్చు. రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇసుక వ్యాపారాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించారు. దీనిలో అధికార పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు చీమల్లా దూరి పూర్తిగా సొమ్ము చేసుకున్నారు. అంతవరకు సాధారణంగా ఉన్నవారు సైతం అనేక లారీలకు యాజమని అవతారం ఎత్తారు. అంటే ఇసుక అక్రమ వ్యాపారం వారికి ఆర్థికంగా ఎంత చేయూతనిచ్చిందనేది దీనిని బట్టే అర్థమవుతుంది. ఈ మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడిన ఇసుక అక్రమ మరకలను తొలగించుకునేందుకు ప్రభుత్వం తాజాగా ఇసుకకు రుసుములు నిర్ణయించింది.. వాటిని కూడా అక్రమార్కులు సరిపెట్టుకోలేక పోతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా రెట్టింపు వసూలు చేస్తున్నారు. ఔరంగబాద్ వద్ద పైన చెప్పిన విధంగా వసూలు చేస్తుంటే మిగిలిన ప్రాంతాల్లో దూరాన్ని బట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరచి ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు మాత్రమే వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి సెల్యూట్ కొడుతున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

హాయ్! బుజ్జీ!!



ఒకే ప్రశ్న

'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ష్ష్ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్తర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

- అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!

తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస

తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండే. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org
Cell: 80085 51844

గబగబా అనండి!

- SANJEEV'S SIXTH SHEEP IS SICK
- DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- **కె. లావణ్య,** కూచిపూడి

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.


- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మల్లో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



బొమ్మలో ఉన్నవే

W

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

ప్రతిభావంతులకు పురస్కారాలు

జిల్లాలోని వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి బుధవారం ఏలూరులో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి పుల్లారావు ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టరు భాస్కర్, ఎస్పీ రవిప్రకాష్ వారిని అభినందించారు.



తిరుపతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఇండియన్ పోలీస్ మెడల్స్ అందుకుంటున్న ఏలూరు జోన్ ఎస్సై సత్యనారాయణ, చాగల్లు ఏఎస్సై ధనరాజ్, ఏలూరు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాలరావు



గృహనిర్మాణశాఖ పీడీ శ్రీనివాసరావు

డ్వామా పీడీ వెంకటరమణ

జిల్లా పరిషత్తు సీఈవో డి.సత్యనారాయణ

విజిలెన్స్ ఎస్పీ కె.బాలవెంకటేశ్వరరావు

ఐటీడీఏ పీవో షణ్మోహన్



డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసులుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి పుల్లారావు, కలెక్టరు భాస్కర్, ఎస్పీ రవిప్రకాష్



బీసీ కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలత

విభిన్న ప్రతిభావంతుల ఏడీ వి.ప్రసాదరావు

ఆంధ్రాబ్యాంకు ఎల్‌డీఎం వి.సూర్యారావు

ఎన్ఐసీ డీఐవో జీవీఆర్ఎస్ శర్మ

వ్యవసాయశాఖ పర్యవేక్షకుడు కేవీ భాస్కరరావు

వ్యవసాయశాఖ పర్యవేక్షకుడు ఎస్ఎంఎం కృష్ణారావు

వ్యవసాయశాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.తాతారావు

ఎంపీఈవో పీఎస్ఏ రామలక్ష్మి

పశుసంవర్ధకశాఖ వీఏఎస్ డాక్టర్ బీఆర్ శ్రీనివాసన్

జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం.చినబాబూరావు

ఏపీఎస్ఆర్టీసీ పీఆర్‌వో కేఎల్‌వీ నరసింహం



ఆర్టీసీ జంగారెడ్డిగూడెం డిపో డ్రైవరు బి.కోటి

సాంఘిక సంక్షేమశాఖ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సంజీవరావు

సాంఘికసంక్షేమశాఖ కళాశాల ప్రిన్సిపల్ పి.ఉమాదేవి

ఆయుష్ వైద్యురాలు ఎన్.మాధవి

డాక్టర్ ఎ.శ్రీరామ్

డీసీహెచ్ఎస్ స్టాఫ్‌నర్సు ఇ.ప్రమీల

డీసీహెచ్ఎస్ వైద్యుడు బి.విజయప్రసాద్

సోషల్ ఫారెస్ట్రీ సెక్షన్ ఆఫీసరు కేయూపీలత

సోషల్ ఫారెస్ట్రీ బీట్ ఆఫీసరు ఆయుబ్‌ఖాన్

అటవీశాఖ సహాయ బీట్ ఆఫీసరు బి.చంద్రరావు

జిల్లా వైద్యఆరోగ్యశాఖ వైద్యుడు డాక్టర్ పి.శ్రీకాంత్



జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఏఎన్ఎం జి.పార్వతమ్మ

విద్యుత్తుశాఖ ఏడీఈ ఎ.రమాదేవి

విద్యుత్తుశాఖ తాడేపల్లిగూడెం ఎస్‌పీఎం ఎ.మురళి

అగ్నిమాపక డ్రైవర్ ఆపరేటర్ బి.సీతారామకృష్ణ

భూగర్భజలశాఖ పర్యవేక్షకురాలు పి.శారద

జైళ్లశాఖ హెడ్‌వార్డర్ సయ్యద్ ఇమామ్ రబ్బాని

కార్మికశాఖ సహాయ కార్మిక అధికారి కె.గోపికుమార్

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ అజయ్‌కుమార్‌సింగ్

ఎక్సైజ్ ఎస్ఐ పి.అశోక్

ఎక్సైజ్ డీసీ భాస్కరరావు

గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ పి.శ్రీధర్‌బాబు



గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ పి.బుజ్జేశ్వరరావు

సెరికల్చర్ టెక్నికల్ ఆఫీసరు ఎస్.మూసయ్య

సర్వశిక్షా అభియాన్ అకౌంట్స్ ఆఫీసరు పి.మాధవి

స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌శాఖ సబ్‌రిజిస్ట్రార్ బాబూరావు

రవాణాశాఖ భీమవరం ఆర్టీవో జె.రమేష్‌కుమార్

సహాయ మోటార్‌వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణప్రసాద్

ఆంధ్రాబ్యాంకు సీనియర్ బ్యాంక్ మేనేజరు డి.రామ్మోహనరావు

ఆంధ్రాబ్యాంకు జోనల్ ఆఫీసు సీనియర్ మేనేజరు ఎంఎఎన్‌మాధురి

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు మెయిన్‌బ్రాంచి మేనేజరు ఎన్.జోషి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీపీఎం సీహెచ్ సుబ్బారావు

డ్వామా అదనపు ప్రోగ్రాం ఆఫీసరు ఎన్.మోహిని కుమారి



డ్వామా టెక్నికల్ అసిస్టెంట్ ఎన్.రాధా

ఎంపీడీవో జీవీకే మల్లికార్జునరావు

ఎంపీడీవో కన్నమనాయుడు

కాళ్ల ఎంపీడీవో ఎన్‌వీఎస్ ప్రసాద్‌యాదవ్

ఆకివీడు ఎంపీడీవో ఎన్.శ్రీనాథ్

జిల్లా రిజిస్టరు ఎంవీ, ఆడిట్ సబ్ రిజిస్ట్రార్ వీఎస్ఎస్‌వీ కృష్ణారావు

కానిస్టేబుల్ కె.సత్యనారాయణ (ఏలూరు టూటౌన్)

పోలీసు కానిస్టేబుల్ షేక్ అక్బర్ (చేబ్రోలు)

పోలీస్ కానిస్టేబుల్ డి.ప్రదీప్ (చేబ్రోలు)

పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ ఎస్.శ్రీధర్ (తణుకుటౌన్)

పోలీస్‌శాఖ సీహెచ్ఎస్ రామచంద్రరావు, భీమవరం రూరల్ పీఎస్



పోలీస్‌శాఖ పోలవరం ఎస్ఐ కె.శ్రీహరిరావు

పోలీస్‌శాఖ డీఎస్‌బీ కానిస్టేబుల్ సీహెచ్ఎన్‌వీ సతీష్

పోలీస్‌శాఖ ఆర్ఎస్ఐ ఇ.శ్రీనివాసరావు

పోలీస్‌శాఖ ఏఆర్ఎస్ఐ ఏవీఎస్ నారాయణ

డీసీఆర్‌బీ మహిళా ఎస్ఐ డి.దానమ్మ

డీసీఆర్‌బీ ఏఎస్ఐ వి.వరప్రసాద్

పెదవేగి డీటీసీ కానిస్టేబుల్ వీఎల్ గణపతి

ఏలూరు సీసీఎస్ కానిస్టేబుల్ వీవీజీ స్వామి

పోలీస్‌శాఖ ఐటీకోర్ టీం ఎం.పద్మావతి

హోమ్‌గార్డు ఆర్.మోషే

హోమ్‌గార్డు డొమినిక్

చందాల దందా

(మొదటిపేజీ తరువాయి) వసూళ్లకు దిగుతున్నారు. నిన్నటి వరకు కృష్ణాష్టమి చందా.. నేడు వినాయకచవితి.. త్వరలో దసరా చందా ఇలా పర్వదిన చందా వసూళ్లతో ప్రయాణికులు, వ్యాపారులు హడలెత్తిపోతున్నారు. భక్తితో ఇచ్చే చందాను తీసుకోవడంలో ఎటువంటి తప్పు ఉండదు. అయితే దారికి అడ్డంగా ఉంటూ అత్యవసర సమయంలో ఆసుపత్రికో, కార్యాలయానికో వెళ్తున్నవారిని అడ్డగించి చందా ఇవ్వండంటూ దౌర్జన్యం చేయడం ఏమిటని పలువురు వాపోతున్నారురహదారికి పక్కన ఏదైనా శిబిరం ఏర్పాటు చేసుకుని చందా స్వీకరిస్తే భక్తి భావం ఉన్నవారు పక్కన ఆగి చందా ఇచ్చి వెళ్లే వీలుంటుంది.

కార్యాలయాలకు సోకనున్న చందా.. దసరా సందర్భంలో కేవలం రహదారులకే కాదు కార్యాలయాలకు చందా దందా చేరుతుంది. ప్రభుత్వ శాఖల్లోని పలు విభాగాలకు చెందిన సిబ్బంది కొందరు పుస్తకం చేతపట్టుకుని కనిపిస్తుంటారు. ఇదేమంటే చందా రాయల్సిందేనని పట్టుపడతారు. నిత్యం పెట్రోలుకు నగదు చెల్లించే వ్యక్తిని సైతం ప్రైవేటు సిబ్బంది వదిలిపెట్టరు. ప్రతిరోజూ వస్తుంటారు కదా అంటూ మభ్యపెడుతుంటారు. ఇష్టం ఉన్నా లేకున్నా ఇచ్చింది తీసుకోకుండా పుస్తకాల్లో ఇతరులు ఇచ్చినట్టు చూసే రాతను చూపిస్తుంటారు.

చిన్నారులు గుంపులు గుంపులుగా.. నిత్యం వాహన రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై కొందరు చిన్నారుల సైతం డబ్బాలు చేతపట్టుకుని చందా అంటూ అడ్డుపడుతున్నారు. వారికి ప్రమాదం అంటే ఏంటో తెలియకపోగా కేవలం వాహనదారుడ్ని అడ్డగిస్తున్నామనే సరదాలోనే ఉంటారు. చిన్నపిల్లలను రహదారులపైకి విడిచిపెట్టవద్దని పలువురు సూచిస్తున్నారు.

ఒప్పించి తీసుకోవాలి : పండుగ పర్వదిన సందర్భాల్లో చందా తీసుకుని వేడుకగా చేయడం ఆనవాయితీ. అయితే వాహనదారులను అడ్డగించడం మంచిదికాదు. స్థానికులు, పెద్దలను ఒప్పించి తీసుకోవాలి. ప్రయాణ సమయాల్లో అన్యమతస్థులు ప్రయాణిస్తుంటారు. వారి మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించకూడదు.

- ఉద్దరాజు వేణుగోపాలరాజు, విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర విశేష సంపర్క్ ప్రముఖ్

వేగంతో ప్రమాదాలు..నేడు వాహనాలు అతి వేగంతో ప్రయాణిస్తున్నాయి. ఏ మాత్రం వాహనదారుడు చూడకపోయినా చందా వసూలు చేస్తున్న వారిపై దూసుకెళ్లే అవకాశం ఉంది. ఒక్కోసారి చందా వసూలు చేసే బృందాలను రహదారులపై చూడగానే ప్రయాణికులు గాబరా పడిపోతుంటారు. భయపెట్టకుండా, భక్తితో చందా వసూలు చేయాలి తప్ప నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

- జి.పూర్ణచంద్రరావు, డీఎస్పీ, నరసాపురం డివిజన్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

SVBC – **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు – **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

maa – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మి, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI – **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO – **ఉదయం:** 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

చెరకులో కలుపు నివారణ

మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా రైతులు చెరకు సాగు చేస్తున్నారు. సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాధారంగా సాగు చేస్తుంటారు. సరైన వర్షలు లేకపోవడంతో ఆగస్టు నెలలో కూడా నాటుతున్నారు. వర్షాధారంగా నాటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి వివరించారు.



కలుపు మందు చల్లుతున్న రైతు

చెరకులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు 87ఎ298, 93ఎ145, 97ఎ85, 20001ఎ63, 83ఎ30, కోటి8201, 2000ఎ56 ,2000ఎ225 రకాలు నాటుకోవాలి. ఎకరాకు 20వేల మూడు కళ్ల ముచ్చెలు నాటాలి. ముదురు గెడల నుంచి విత్తనాన్ని సేకరించాలి. ముచ్చెలను పదిశాతం సున్నపు నీటిలో గంట సేపు నానబెట్టి నాటుకుంటే మొలకశాతం పెరుగుతుంది. నాటిన మూడు రోజులలోపు ఎకరాకు రెండు కిలోలు అట్రజిన్ లేదా మెట్రిబ్యుజిన్ 600 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. 1.25 టన్నుల చెరకు చెత్తను వరుసల మధ్య పల్చగా కప్పాలి. దీనివల్ల తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కలుపు ఉధృతి తగ్గుతుంది. పీక పురుగును చాలా వరకు నివారించవచ్చు. ఇప్పటికే నాట్లు వేసిన తోటల్లో కలుపు సమస్య మొదలైంది. నివారణకు మెట్రిబ్యుజిన్ 400 గ్రా., 2,4-డి సోడియం సాల్టు 800 గ్రాములు, 200 లీటర్ల నీటిలో కలిపి చెరకు నాటిన 45 రోజులలోపు వరుసల మధ్య పిచికారి చెయ్యాలి.

కలుపు మందులతో– జాగ్రత్తలు: కలుపు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. లేకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. ఎరువులతో కలిపి వాడకూడదు. సిఫారసు లేనిదే 2, 3 మందులు కలిపి పిచికారి చెయ్యకూడదు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

తమలపాకు సాగుకు మేలైన రకాలు

తమలపాకు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. తమలపాకులను తీగ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేస్తారు. వీటిలో తెల్లాకు(కపూరి రకం), బంగ్లా, కారపు ఆకు, దేశవాళీ, మిఠాపాన్ రకాలున్నాయి.

తెల్లాకు రకం: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు అధికంగా వస్తాయి. పలుచగా, లేతాకు పచ్చ రంగులో ఆకులు అండాకారంలో ఉంటాయి. సువాసన కలిగి నోట్లో వేసుకోగానే కరిగిపోయినట్లు అనిపిస్తాయి. బూజు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎండు, కుళ్లు తెగుళ్లను, నీటి ఎద్దడిని తట్టుకోలేవు. చల్లని వాతావరణంలో ఈ తోటలు పెరగవు.

కారపాకు: ఇందులో చిట్టికమ్మెరి, గుడ్డుకమ్మెరి, వేంపల్లి కారపాకు తదితర రాకాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో వీటిని పండిస్తున్నారు. వీటి ఆకులు మందంగా ముదురాకుపచ్చ రంగులో హృదయాకారంలో ఉంటాయి. ఈ రకాలకు కవటలు తక్కువగా వస్తాయి. వీటి తీగలు కూడా కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల రసంలో ఎక్కువగా యూజినాల్ ఉంటుంది. అందువల్ల ఆకులు కారంగా, ఘాటుగా, లవంగాల రుచిని కలిగి ఉంటాయి. ఇది తెల్లాకు రకం కంటే తక్కువ దిగుబడినిస్తాయి. ఈ తోటలను ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు ఉంచుతారు. కొన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటాయి.

బంగ్లా రకం: ఈ రకాన్ని ఎక్కువగా పశ్చిమబంగ, ఒడిశా, మధ్యప్రదేశ్‌ల్లో కృత్రిమంగా నిర్మించిన పందిళ్లపై పెంచుతున్నారు. వీటి ఆకులు కూడా లేతాకుపచ్చ రంగులో పెద్దవిగా, మందగా హృదయాకారంలో ఉంటాయి. వీటి ఆకుల్లోని రసంలో యూజినల్ తక్కువగా ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. ఈ తోటలను ఎక్కువ సంవత్సరాలు పెంచవచ్చు. ఇవి కొన్ని తెగుళ్లను తట్టుకుంటాయి.

దేశవాళి రకం: ఈ రకాన్ని బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు పెద్దవిగా అండాకారంలో ఉండి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటి తీగలు కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల్లోని రసంలో కొద్దిగా అనిటోల్ ఉంటుంది. అందువల్ల రుచిగా ఉంటుంది. దిగుబడి మధ్యస్తంగా ఉంటుంది.

మిఠాపాన్: పశ్చిమబంగలోని మిడ్నపూర్ జిల్లాలో మాత్రమే ఈ రకాన్ని పండిస్తున్నారు. అన్ని రకాల కంటే ఈ ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆకుల్లోని రసంలో అనిటోల్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకులు, పెద్దవిగా, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో ఉండి అక్కడక్కడా పసుపు పచ్చని మచ్చలు కలిగి హృదయాకారంలో ఉంటాయి. తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తుంటాయి. కనుక జాగ్రత్తగా పెంచాలి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)

మహనీయుల ఆశయ సాధనకు కృషి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సునీత, న్యాయమూర్తులు, న్యాయవాదులు

ఏలూరు న్యాయవిభాగం న్యూస్‌టుడే: ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని.. వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభ్యున్నతికి అంతా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. సునీత పేర్కొన్నారు. ఏలూరులోని జిల్లా న్యాయస్థానాల ప్రాంగణంలో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీజీ చిత్రపటానికి పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతా శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గోపి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి సి.రమాదేవి, కుటుంబ న్యాయస్థానం జిల్లా న్యాయమూర్తి ఎస్. శ్రీదేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎల్. శ్రీధర్, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌లు జీఎల్‌వీ ప్రసాద్, ఆర్.వెంకటేశ్వరశర్మ, కె. ప్రశాంతి, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. ప్రభాకర్, ప్రభుత్వ న్యాయవాది సీహెచ్ వెంకయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్బినేని విజయ్‌కుమార్, న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పది మంది న్యాయశాఖ ఉద్యోగులు రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఫోరం వద్ద ఫోరం సభ్యుడు శ్రీరామ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అసోసియేషన్ అధ్యక్షుడు అబ్బినేని విజయకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

వచ్చే ఏడాది పోలవరంలోనే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మంత్రి దేవినేని ఉమా



జెండా ఎగురవేస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

పోలవరం, న్యూస్‌టుడే: జాతీయ ప్రాజెక్టు పోలవరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో అదృష్టం అని, వచ్చే సంవత్సరం వేడుకలను ముఖ్యమంత్రి ఇక్కడే నిర్వహించే విధంగా ఏర్పాటు చేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పోలవరం ప్రాజెక్టు క్యాంపు కార్యాలయం, గేట్లు తయారీ కేంద్రం వద్ద జాతీయ పతాకం మంగళవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి బేసిన్‌లో ఏటా మూడు వేల టీఎంసీల నీరు సముద్రంలోకి కలిసిపోతుండగా, కృష్ణా బేసిన్‌కు ఆలమట్టి నుంచి ఇంత వరకు చుక్క నీరు రాలేదన్నారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యం మేరకు 2018 నాటికి గ్రావిటీ ద్వారా నీరు విడుదల, 2019 నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేయాల్సిన గురుతర బాధ్యత ఇంజినీర్లపై ఉందని పేర్కొన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చిన సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లు భార్యాపిల్లలను వదిలి ప్రాజెక్టు నిర్మాణం కోసం రేయింబవళ్లు పనిచేయడం గర్వకారణమన్నారు. దేశంలోని ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా కేంద్ర నీటి పారుదల శాఖ సహాయ మంత్రి నేతృత్వంలో ఒక బృందం ఈనెల 18న పోలవరంతో పాటు, ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులు చూడటానికి వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో బందోబస్తు నిర్వహిస్తున్న ఏపీఎస్పీ మూడో పటాలానికి రివార్డు కింద రూ. 5 వేలు నగదు బహుమతిని మంత్రి దేవినేని అందజేశారు. ఈ నెల 24న సీడబ్ల్యూసీ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యదర్శి అమరజిత్‌సింగ్ ఆధ్వర్యంలో పోలవరంలోనే సమావేశం నిర్వహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, డీఎస్పీ ఏటీవీ రవికుమార్, ఎస్ఈ వీఎస్ రమేష్‌బాబు, ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

గేట్లు తయారీ కేంద్రం వద్ద పూజలు

గేట్లు తయారీని అనుకున్న సమయానికి పూర్తి చేయడం పట్ల ఏజెన్సీల ప్రతినిధులతో పాటు బిహార్, అసోం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చిన కార్మికులను మంత్రి దేవినేని అభినందించారు. పూర్తయిన గేట్లకు హారిజాంటల్ గెడ్డర్స్ అమరిక పనులకు మంత్రి పూజలు చేశారు. 48 గేట్లకు హారిజాంటల్ గెడ్డర్లు 376 తయారు చేసి బిగించాల్సి ఉందని, ఈ పనులు సెప్టెంబరు నాటికి పూర్తి చేస్తామని ఎస్ఈ రమేష్ బాబు చెప్పారు. అనంతరం మంత్రి దేవినేని, కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు పోలవరం నుంచి లాంచీపై నది దాటి పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.



కలెక్టరేట్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ భాస్కర్



డీఐజీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఐజీ పీవీఎస్ రామకృష్ణ



ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

త్యాగధనులు చిరస్మరణీయులు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులు చిరస్మరణీయులని కలెక్టర్ భాస్కర్ అన్నారు. 71వ స్వాతంత్ర్య దిన వేడుకలను కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ఎన్నటికీ మరువరాదన్నారు. జాతీయ నాయకులు జీవితాలను ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. పేదల కోసం ప్రభుత్వాలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు చేరువయ్యేలా చేయాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ పి.కోటేశ్వరరావు, సంయుక్త కలెక్టర్-2 షరీఫ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.హైమావతి, శిక్షణ కలెక్టర్ టీఎస్ చేతన్ తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ క్లబ్‌లో: స్థానిక ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా కలెక్టర్ భాస్కర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్లబ్ సభ్యులు కె. మాధవరావు, పి.పూర్ణచంద్రజోషి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో..

ఏలూరు అగ్నిమాపక కేంద్ర ప్రాంతం, న్యూస్‌టుడే: పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏలూరులో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏలూరు రేంజి కార్యాలయంలో డీఐజీ పీవీఎస్ రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో, క్యాంపు కార్యాలయంలో ఎస్పీ ఎం.రవిప్రకాష్ పతాకాన్ని ఆవిష్కరించారు. సురేష్ బహుగుణ పోలీసు పాఠశాలలో అదనపు ఎస్పీ వి. రత్న, ఏఆర్ కేంద్ర కార్యాలయంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎం. మహేష్‌కుమార్ పతాకాలను ఆవిష్కరించారు. ఎస్బీ డీఎస్పీ భాస్కరరావు, సీఐ కొండలరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఏఆర్ ఆర్ఐ కె. వెంకటరావు, పోలీసు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాగరాజు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో అంతా భాగస్వాములు కావాలి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. ఏలూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఏలూరు ఎంపీ మాగంటి బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి, నగర మేయర్ నూర్జహాన్ పాల్గొన్నారు. అనంతరం జ్యోతివిజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో నగర కో ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పాల జగదీష్‌బాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇసుకపల్లి తాతారావు, పార్టీ నగర అధ్యక్ష, కార్యదర్శులు కొల్లేపల్లి రాజు, మారం హనుమంతురావు, పలువురు కార్పొరేటర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వేదికపైకి రాకుండానే వెనుదిరిగిన ఎంపీ

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్వాతంత్ర దిన వేడుకల్లో పాల్గొనడానికి ఏలూరు ఎంపీ మాగంటిబాబు ఉదయం 9 గంటల ప్రాంతంలో పోలీస్ పరేడ్ మైదానానికి చేరుకున్నారు. అధికారులు కూర్చునే ప్రాంతంలో సోఫాలో కూర్చున్నారు. అప్పటికే వేదికపై కలెక్టరు భాస్కర్, ఎంపీలు గోకరాజు గంగరాజు, సీతారామలక్ష్మి, జడ్పీ ఛైర్మన్ బాపిరాజు, ఎమ్మెల్యే బుజ్జిలు ఉన్నారు. కాసేపటికి మెప్మా పీడీ ప్రకాశరావు వెళ్లి ఎంపీని వేదికపైకి రావాలని కోరాగా మంత్రి ప్రసంగం తర్వాత వస్తానని చెప్పారు. అరగంట తర్వాత ఎంపీ వెళ్లిపోతుండగా పీడీ ప్రకాశరావు మరోమారు ఆయనను వేదికపైకి రావాలని కోరారు. నాకు ఎవరిమీదా కోపంలేదని.. వేరే కార్యక్రమాలు ఉండటంతో వెళుతున్నట్లు ఎంపీ చెప్పినట్లు సమాచారం. తర్వాత ఎంపీ మాగంటి బాబు నగరపాలక సంస్థ కార్యాలయం, ఆఫీసర్స్ క్లబ్‌లలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. దీనిపై మెప్మా పీడీ ప్రకాశరావును వివరణ కోరగా కలెక్టర్ సూచనల మేరకు ఎంపీని వేదికపై ఆహ్వానించినట్లు తెలిపారు. అయితే ఆయన ఇతర కార్యక్రమాలు ఉన్నందున తర్వాత వస్తానని చెప్పి వెళ్లారని పేర్కొన్నారు.

మువ్వన్నెల నీడలో ఉప్పొంగిన స్ఫూర్తి

ఆకట్టుకున్న శకటాలు, చిన్నారుల ప్రదర్శనలు   ఉత్సాహంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: జాతీయ జెండా రెపరెపలు, జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసుల కవాతు, ఆహూతుల కేరింతల మధ్య స్వాతంత్ర్య దిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఏలూరు పోలీసు పరేడ్ మైదానం వేదికగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన వేడుకలు మధ్యాహ్నం వరకు నిరంతరాయంగా కొనసాగాయి. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పూలతో అలంకరించిన రథంపై పోలీసు కవాతును పరిశీలించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్‌డు డీఎస్పీ బి.చంద్రశేఖర్ పరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధురాలు గరగ వెంకటరమణమ్మను మంత్రి పుల్లారావు ఘనంగా సత్కరించారు. పెంటపాడు మండలం వెస్ట్ విప్పర్రుకు చెందిన గరగ లక్ష్మయ్య భార్య వెంకటరమణమ్మ క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పుల్లారావు మాట్లాడుతూ క్విట్‌ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వెంకటరమణమ్మను సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పుల్లారావు, కలెక్టర్ భాస్కర్, ఎస్పీ రవిప్రకాష్, జిల్లా సంయుక్త కలెక్టరు పి.కోటేశ్వరరావు, ఏజేసీ షరీఫ్, ఐటీడీఏ పీవో షణ్మోహన్‌లు సందర్శించారు. డీఆర్‌డీఏ ద్వారా 2,650 వెలుగు సొసైటీలకు రూ.55.29 కోట్ల మేర బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతుల కింద ఒక్కో జంటకు రూ. లక్ష చెక్కులను అందజేశారు. కాపు కార్పొరేషన్ ద్వారా వివిధ యూనిట్లు నెలకొల్పేందుకు రూ.1.75 కోట్ల చెక్కులను అందజేశారు. వ్యవసాయశాఖకు సంబంధించి ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు అందజేశారు.

ఆకట్టుకున్న శకటాలు

వేడుకల్లో భాగంగా 28 ప్రభుత్వశాఖలు ప్రగతి శకటాలను ప్రదర్శించాయి. వ్యవసాయశాఖ ప్రగతిరథం రైతులను చైతన్యపరిచేలా, సామాజిక స్పృహ కలిగించేలా ఉంది. మెప్మా, పౌరసరఫరాలశాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక, జలవనరులు తదితర శాఖల శకటాలు ఆకట్టుకున్నాయి.

ఉత్తమ సేవా పురస్కారాలు ప్రదానం

వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 223 మంది అధికారులు, సిబ్బందికి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రశంసాపత్రాలు అందజేశారు. కలెక్టర్ భాస్కర్, ఎస్పీ రవిప్రకాష్ తదితరులు పురస్కారాలు అందుకున్న పలువురిని అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వేడుకల్లో భాగంగా ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిలో ఉత్సాహం నింపాయి. తొలుత ఏలూరు కస్తూర్బా పాఠశాల విద్యార్థులు వందేమాతరంపై అద్భుత ప్రదర్శన చేశారు. సీఆర్ఆర్ పబ్లిక్ స్కూలు విద్యార్థినుల నృత్యరూపకం భారతదేశ చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపింది. గోపన్నపాలెం వ్యాయామ కళాశాల విద్యార్థులు ఒకే చోట వివిధ ప్రదర్శనలు చేసి అందరినీ మెప్పించారు. వేలేరుపాడు కేజీబీవీ పాఠశాల విద్యార్థినుల సాంస్కృతిక నృత్యరూపకం ఆకట్టుకుంది. ఐటీడీఏ పరిధిలోని తెల్లంగూడెం పాఠశాల విద్యార్థినిలు గిరిజన సంప్రదాయ థింసా నృత్య ప్రదర్శనతో అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగాభవాని, సర్వశిక్షా అభియాన్ పీవో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, సమాచారశాఖ సహాయ సంచాలకుడు వి.భాస్కరనరసింహం పర్యవేక్షించారు.



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11 సెప్టెంబరు*
★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562
★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:**
★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: ***5 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: ***11 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.
★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
★ మెస్ సూపర్‌వైజర్ - 1.
★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***
★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***
★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
★ స్పెషలిస్ట్ (గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***
★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***
★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?
1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?
1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?
1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?
1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?
1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$
1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$
1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$
1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?
1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?
1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?
1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?
1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?
1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S
Conclusions
I. A < S: Not True
II. A = S: Not True

(2-3):
C > R ≤ E = T
R < Y; U ≥ E
C > R < Y
Y > R ≤ E ≤ U
C > R ≤ E = T ≤ U

2. Conclusions
I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions
I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):
P ≥ R = B ≤ S
C ≤ B > Z
P ≥ R = B > Z
Z < R = B ≤ S
C ≤ B ≤ S

4. Conclusions
I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions
I. C < S: Not True II. C = S: Not True
C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.
$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$
$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$
$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$
$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$
$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.
$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.
9. C lives immediately above D's floor.
10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.
12. Harsh likes Pointer pen.
13. Harsh likes Fastrack watch.
14. Harsh likes Swift car.
15. Veena likes Titan watch.
16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.
Therefore, it is possible to send different types of letters on the same subject.
17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.
18. Clearly, both the assumptions are implicit in the statement.
19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.
From statement I:
Leap Year between 2005 and 2011 was 2008.
From statement II:
2012 - 4 = 2008 and 2008 was a Leap year.
20. From statement I:
Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):


Left Q R T X U P W V S Right
(↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑ ↑)

21. V sits seventh to the right of Q.
22. Q and S are seated at two extreme ends of the line.
23. Three persons - T, X and U - are seated between R and P.
24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.
25. Seventh from the left ⇒ W
Fifth from the right ⇒ U
P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.
N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.
Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.
S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.
M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.
27. N attended Seminar in Madrid on Saturday.
28. P attended Seminar in Seoul on Friday.
29. The combination Thursday - O - Paris is correct.
30. R attended Seminar in New York on Monday.
M attended Seminar exactly between R and S.
P attended Seminar in Seoul on Friday.
31. The inference is definitely false. An example cannot support the inference.
32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.
33. Clearly, the inference is definitely true.
34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.
35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.
36.



Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

సమ్మె బాటలో తపాలా సిబ్బంది

నిడదవోలు, న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో సామాన్యులకు సైతం క్షేమ యోగ సమాచారాలు అందించే తపాలా సేవలు గ్రామీణ ప్రాంతాల్లో నేటి నుంచి నిలవనున్నాయి. గ్రామీణ డాక్‌సేవక్స్ తమ కోర్కెల పరిష్కారం కోసం ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిరవధిక సమ్మె బాట పట్టనున్నారు. జిల్లాలో కూడా తపాలా సేవలు 85 నుంచి 90 శాతం మేర బుధవారం నుంచి నిలిచి పోనున్నాయి. తపాలా శాఖలో గ్రామీణ డాక్ సేవక్స్ సేవలు చాలా కీలకం. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తరాల రూపంలో వచ్చే యోగా సమాచారాలను ఏరోజుకారోజు చేరవేయడంలో వీరిదే కీలకపాత్ర. ఉదయం లేవగానే ప్రధాన కూడళ్లలో ఉండే పోస్టాఫీసులకు వచ్చే ఉత్తరాల సంచులను సైకిళ్లపై వెళ్లి వారు పనిచేసే గ్రామానికి తెచ్చుకుని అక్కడ వాటిని విప్పి వరుస క్రమంలో పేర్చుకుని బట్వాడా చేసేందుకు సైకిల్‌పై బయలుదేరుతారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినా.. ఉత్తరాలు పట్టుకు వచ్చే వీరి రాక కోసం ఇంకా ఎదురు చూసే జనం గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ఉన్నారు.

డిమాండ్‌లు ఇవే...

- జీడీఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలి
- పనిగంటలు 8 గంటలుగా నిర్ణయించాలి
- పింఛన్ సదుపాయం కల్పించాలి
- కమలేష్‌చంద్ర కమిటీ సానుకూల సిఫార్సులను అమలు చేయాలి

జిల్లాలో సుమారు 650 వరకు పోస్టాఫీసులు

జిల్లాలో ప్రజలకు తపాలా సేవలు అందించేందుకు ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరంలలో డివిజన్ కేంద్రాలు ఉన్నాయి. వాటి పరిధిలో సుమారు 650 వరకు పోస్టాఫీసులు ఉన్నాయి. సుమారు 1000 నుంచి 1200 మంది వరకు సిబ్బంది పనిచేస్తున్నారు. పోస్టాఫీసుల్లో పోస్టుమాస్టర్, పోస్టుమ్యాన్ ఉంటారు. పట్టణ ప్రాంతాల్లోని పోస్టాఫీస్‌ల్లో పనిచేసే ట్యాగర్స్ ఉంటారు. వీరంతా సమ్మె బాట పట్టనున్నారు. వీరు సేవింగ్స్ ఖతాలు, ఆర్‌డీ, ఎస్‌బీ, నూతనంగా ఖాతాలు తెరవడం, మనీయార్డర్లు పంపడం, రిజిస్ట్రర్ పోస్టులు, వేగ పోస్టులు సాధారణ ఉత్తరాల విక్రయాలు, బట్వాడాలు చేయడం వంటి పనులు నిత్యం ఉంటాయి. సమ్మె కారణంగా అవన్నీ నిలవనున్నాయి.

నేటి నుంచి సమ్మె

తమ న్యాయమైన కొర్కెలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 1 నుంచి వీరు ఆందోళన బాట పట్టారు. దీనిలో భాగంగా ఈనెల 1న ద్విచక్ర వాహనాలకు జెండాలు కట్టుకుని ప్రదర్శనలు నిర్వహించారు.

9న డివిజన్ కేంద్రాల్లో ప్రదర్శనలు, రాస్తారోకోలు నిర్వహించారు. 10న పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రాలను అందించారు. నేటి నుంచి నిరవధిక సమ్మె చేయనున్నారు.



తపాలా కార్యాలయం

శ్రమదోపిడీకి గురవుతున్నాం



దశాబ్దాల తపాలాశాఖ చరిత్రలో జీడీఎస్‌లు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. 1977, 1996ల్లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా బేఖాతరు చేస్తున్నారు. ఇంత వరకు జీడీఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించకుండా ప్రభుత్వం, తపాలాశాఖలు కాలయాపన చేస్తున్నాయి. జీడీఎస్ 7వ వేతన కమిటీ అమలుకు తమశాఖ తీవ్ర జాప్యం చేస్తుంది. ఏఐజీడీఎస్‌యూ సవరణలతో ఇచ్చిన నివేదిక అమలుకు ఈ ఏడాది ఏప్రిల్ 25 నుంచే నిరవధిక సమ్మెకు పిలుపివ్వడం జరిగింది. అయితే తపాలాశాఖ రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో అప్పట్లో సమ్మెను తాత్కలికంగా వాయిదా వేశాం. హామీను అమలు చేయడంలో అలసత్వం వహిస్తున్నారు. చివరకు గత్యంతరం లేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె బాట పట్టాం. అందుకు సిబ్బంది అంతా కూడా సహకరించాలి.

-ఏఎస్‌వీ ప్రసాదరాజు, గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్, తాడేపల్లిగూడెం డివిజన్ అధ్యక్షుడు

చాలీ చాలని జీతాలు



దశాబ్దాలుగా గ్రామీణ తపాలా ఉద్యోగులకు నెలకు చాలీచాలని రూ.6 వేల నుంచి రూ.7వేల వరకు జీతాలు వస్తున్నాయి. వెట్టిచాకిరి చేస్తున్నాం. తమకు న్యాయం జరిగే వరకు విధులను బహిష్కరించి గ్రామీణ తపాలా సేవలు స్తంభింపచేసి కమిటీ అమలయ్యేవరకు నిరవధిక సమ్మె సాగిస్తాం. జీడీఎస్‌లకు పింఛన్, గ్రాడ్యూటీ సదుపాయం కల్పించాలి. అందుకు సిబ్బంది అంతా సహకరించాలి.

-నాగేశ్వరరావు, గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్, డివిజన్ కార్యదర్శి

మార్గాలకు మోక్షం..!

★ 13 రహదారుల ఆధునీకరణకు టెండర్ల ప్రక్రియ పూర్తి

★ దెబ్బతిన్న చోట్ల యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: జిల్లాలో పలు రహదారులు కొత్తరూపు సంతరించుకోనున్నాయి. 13 రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తికావటంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. వీటితో పాటు ఇటీవల దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన బాగు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో అధికారులు వీటిపై దృష్టి పెట్టారు. రహదారుల ఆధునీకరణ పనులను వర్షాలు తగ్గార ప్రారంభించి ఈ ఏడాది చివరికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా జిల్లాలో సుమారు 750 కిలోమీటర్ల మేర పాక్షికంగా దెబ్బత్నిన రహదారులకు ఓఆర్ నిధులతో మరమ్మతులు చేయించనున్నారు. దీనికోసం ప్రతి కిలోమీటరుకు రూ. 20వేల నుంచి 25 వేల చొప్పున వెచ్చించనున్నారు. ఆయా ప్రాంతాల్లో రహదారులపై గుంతలు, నెర్రలు, అంచులు విరిగిపోయిన ప్రాంతాల్లో మరమ్మతులు చేయిస్తారు.

ఆధునీకరించనున్న మార్గాలు ఇవే..

రహదారి	పరిధి కిలోమీటర్లలో	వ్యయం (రూ.కోట్లలో)
పెంటపాడు- వరదరాజపురం	0- 11	12
తాడేపల్లిగూడెం- అప్పారావుపేట	11.5	12
తాడేపల్లి - అనంతపల్లి	06- 26.64	25
యర్నగూడెం- పొంగుటూరు	14.8	15
తణుకు- భీమవరం	0- 11	8
తేతలి -మునిపల్లి	0- 14.45	12
సిద్ధాంతం జంక్షన్ రోడ్డు	0 - 8.5	10
నూజివీడు- ఏలూరు	22- 35	11
ఏలూరు- గుండుగొలను	0- 15	12
నరసాపురం- తూర్పుతాళ్లు	0- 12	12
శృంగవృక్షం- బేతపూడి	0 - 8.75	7
బుద్ధారాయుడు చెరువు	-	
రాయకుదురు రోడ్డు	0- 6.950	6
పాలకొల్లు- దొడ్డిపట్ల	0- 13.62	9

వర్షాలు తగ్గిన వెంటనే పనులు

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 13 రహదారులను ఆధునీకరించేందుకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తి చేశాం. వర్షాలు తగ్గాక త్వరితగతిన పనులను ప్రారంభిస్తాం. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. పూర్తిగా అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. పాక్షికంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నాం.

- ఎం.వి.నిర్మల, ఆర్అండ్‌బీ ఎస్ఈ

సమష్టి కృషితోనే ప్రగతి బాట

జడ్పీ ఛైర్మన్ బాపిరాజు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: సమష్టి కృషితోనే ప్రగతి సాధ్యమవుతుందని.. ఈ దిశగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా పరిషత్తు ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల త్యాగాలను మనమంతా గుర్తుంచుకుని దేశ ప్రగతికి పాటుపడాలన్నారు. ఆనాటి త్యాగధనులు చూపిన బాటలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.82 కోట్లతో 9600 గృహాలు నిర్మించామన్నారు. జడ్పీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, భూగర్భడ్రైనేజీల ఏర్పాటుకు రూ.20 కోట్లు విడుదల చేశామన్నారు. జిల్లాలో 29 తాగునీటి పథకాల నిర్వహణకు రూ.18 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగాల ప్రతిఫలం.. మన స్వేచ్ఛా స్వాతంత్య్రం

తాడేపల్లిగూడెం నందిబొమ్మకూడలి, న్యూస్‌టుడే: ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్య్రమని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. స్థానిక పురపాలక కార్యాలయంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ భద్రతను ఆందోళనలోకి నెట్టుతున్న చైనాను ఆర్థికంగా దెబ్బతీసి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి మాట్లాడుతూ అవినీతికి తావులేని విధంగా పాలన జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా అవినీతి కొనసాగడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో పురపాలక ఉపాధ్యక్షుడు కిలాడి ప్రసాద్, మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల శ్రీధర్, కమిషనర్ బాలాజి, ఎంఈ బ్రహ్మాజీ, కౌన్సిల్ సభ్యులు, భాజపా నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

జయహో..భారతమాత..!

కొవ్వూరు గ్రామీణ(ఆర్డీవో కార్యాలయం), న్యూస్‌టుడే: స్వాతంత్య్రదిన వేడుకలు కొవ్వూరులో ఘనంగా జరిగాయి. విద్యార్థుల ఉత్సాహం, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ విద్యార్థుల పెరేడ్, వివిధ శాఖల శకటాల ప్రదర్శనలతో సంస్కృత పాఠశాల ప్రాంగణం హోరెత్తింది. ఆర్డీవో బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.ఎస్.జవహర్‌కు ఘన స్వాగతం అందించారు. ప్రతి కార్యక్రమంలో ఓ మొక్కను నాటాలంటూ మంత్రి పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చాగల్లుకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు మంత్రి జవహర్‌కు, ఎంపీ మాగంటి, ఎమ్మెల్సీ షరీఫ్ తదితరులకు గౌరవ వందనాన్ని అందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ ఎంతో శ్రామిక శక్తి, యువశక్తి, అంతకు మించి జీవనదులు ఉన్న భారత దేశం ఆ స్థాయిలో అభివృద్ధి సాధించలేక పోవడానికి అవినీతి కారణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అవినీతి నిర్మూలనకు నడుంకట్టాయన్నారు. ఎమ్మెల్సీ ఎం.ఎ.షరీఫ్ మాట్లాడుతూ మత సామరస్యం, ఐకమత్యం, యువత చాటి చెప్పాలన్నారు. మంత్రి జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గ ప్రగతిని ఆయన కూలంకుషంగా ప్రస్తావించారు. అనంతరం వివిధ సంఘాల పేరుతో ఉత్తమ సేవకులకు పురస్కారాలు, రాయితీ యంత్రాలను రైతులకు, కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు వాహనాలను అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, వైస్ ఛైర్మన్ దుద్దుపూడి రాజారమేష్, తెదేపా సీనియర్ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జవహర్

నేత్రపర్వంగా నూకాలమ్మ జాతర

శ్రీరామపురం (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారి జాతర వజ్రోత్సవం వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం అమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకాలు, సహస్ర నామ పూజలు, ప్రత్యేకాలంకరణ చేశారు. 32వ వార్డు కౌన్సిలర్ గాది రాజు సుబ్రహ్మణ్యం రాజు, 33వ వార్డు కౌన్సిలర్లు చింతలపాటి విశ్వ వెంకటసూర్యసుబ్బ రాజు, 39వ వార్డు కౌన్సిలర్ కొల్లి రవివరప్రసాద్ జాతరను ప్రారంభించారు. డీఎన్నార్ కళాశాల రహదారి నుంచి ప్రారంభమైన అమ్మవారి జాతర ఊరేగింపు ప్రధాన రోడ్లపై సాగింది. కృష్ణా జిల్లాకు చెందిన చంటి బ్రదర్స్ డప్పు వాయిద్య బృందం, కనక డప్పుల బృందం, మంచిలికి చెందిన కోయ డాన్స్ బృందం, రాజమహేంద్రవరానికి చెందిన దుర్గాదేవి కాళీ మాత నృత్య ప్రదర్శనలు, వేషధారణలు అలరించాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్ఎస్ఎన్.మూర్తి, కార్యదర్శి రౌతు హరిబాబు, సీనియర్ సభ్యుడు విజ్జురోతు భోగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ప్రత్యేకాలంకరణలో అమ్మవారు